కాంగ్రెస్ లో చేరికలు



నవతెలంగాణ-నల్లగొండకలెక్టరేట్

నల్గొండ అసెంబ్లీ నియోజకవర్గంలోని నల్గొండ, కనగల్ మండలాలకు చెందిన దాదాపు వందమంది ముఖ్య కార్యకర్తలు గురువారం హైదరాబాద్‌లోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నివాసంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. జడ్పీటీసీలు, సర్పంచులు, సీనియర్ నాయకులకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తన నివాసంలో కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్‌లో చేరిన వారందరికి శుభాకాంక్షలు తెలిపారు. యువ నాయకులు గుత్తా అమిత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి వలసలు శుభ పరిణామమని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, యువ నాయకులు గుత్తా అమిత్ రెడ్డి తోపాటు మదర్ డైరీ మాజీ చైర్మన్ గుత్తా జితేందర్ రెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజల్లో వ్యతిరేకత

- బీఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగం గౌడ్

నవతెలంగాణ-మర్రిగూడ

తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజల్లో విపరీతమైన వ్యతిరేకత పెరిగిందని బిఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగం గౌడ్ గురువారం ఒక పేర్కొన్నారు.గతంలో ఏ ప్రభుత్వానికి రానంత వ్యతిరేకత కొద్ది రోజుల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం పై వచ్చిందని ఆయన విమర్శించారు.తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ను నమ్మే ప్రసక్తే లేదని కాంగ్రెస్ పార్టీ మోసాలను తెలంగాణ ప్రజలు గ్రహించారని ఆరు గ్యారంటీల్లో ఏ ఒక్కటి సక్రమంగా అమలు చేయలేదని ఆయన అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం మీడియాను చిన్న చూపు చూస్తుందన్నారు.

కార్మిక, కర్షక పక్షపాతి జహంగీర్‌ను గెలిపించండి

- సీపీ(ఐ)ఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి
- గట్టుప్పల్ మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-చండూరు

కార్మికుల కోసం రైతుల కోసం వ్యవసాయ కూలీల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేసే పేదల అభ్యర్థి ఎండి జహంగీర్ ను గెలిపించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం గట్టుప్పల మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారంలో పాల్గొని , ఉపాధి హామీ కూలీలతో కలిసి మాట్లాడారు రైతుల కార్మికుల కూలీల పక్షాన పోరాడే సీపీఐ(ఎం)ఎంపీ అభ్యర్థి జహంగీర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. దేశంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు మద్దతు ధర అందించలేకపోయారని, మరోకవైపు రైతు వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చి వ్యవసాయ రంగాన్ని దివాలా తీయించి రైతులను కూలీలుగా కార్మికులుగా మార్చారన్నారు. అనేక ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు కార్పొరేట్ వాళ్లకు అప్పజెప్పి కార్మికులకు వారి సమస్యలపై పోరాడే హక్కును తొలగించారని విమర్శించారు. మరోకవైపు వామపక్షాల పోరాట ఫలితంగా 2006లో ఏర్పడిన ఉపాధి హామీ చట్టాన్ని పూర్తిస్థాయిలో తొలగించి వ్యవసాయ కూలీలకు పని దొరక్కుండా చేసే ప్రయత్నం బీజేపీ పాలనలో జరుగుతుందని అందుకే ఎన్నికల్లో బీజేపీని ఓడించాలన్నారు. నిరంతరం కార్మికులు రైతులు కూలీల పక్షాన పోరాడుతూ పదవులతో సంబంధం లేకుండా నిత్యం ప్రజల్లో ఉండే సీపీ(ఐ)ఎం ఎంపీ అభ్యర్థి జహంగీర్ ను గెలిపించడం ద్వారా పార్లమెంట్ వేదికగా కార్మికులు, రైతులు కూలీల పక్షాన పోరాటం నిర్వహిస్తాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో గీత కార్మిక సంఘం నాయకులు కొండ వెంకన్న , సీపీ(ఐ)ఎం మండల నాయకులు కర్నాటి సుధాకర్, బొల్లు రవికుమార్, సత్యనారాయణ, సీపీ(ఐ)ఎం సీనియర్ నాయకులు చాపల మారయ్య కర్నాటి తుకారం,పెదగాని నరసింహ ,పసుపుల చెన్నయ్య ,కక్కునూరు నగేష్, తదితరులు పాల్గొన్నారు.



చండూరు



చిట్యాలటౌన్



మునుగోడు

భువనగిరి కోటపై ఎర్ర జెండా ఎగరాలి

మునుగోడు : భూమి కోసం, భుక్తి కోసం, పేద ప్రజల విముక్తి కోసం జరిగిన పోరాటంలో ఎంతోమంది ఎర్రజెండా అమరులు ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాట చరిత్ర కలిగిన ఎర్రజెండా ను ఈ పార్లమెంటు ఎన్నికల్లో భువనగిరి కోటపై ఎగరవేసేందుకు ప్రజలు ఎదురుచూస్తున్నారని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం అన్నారు. గురువారం మండలంలోని పలివెల గ్రామంలో ఆ పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి జహంగీర్‌ను గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి మూడోసారి వస్తే దేశాన్ని స్వదేశీ విదేశీ కార్పొరేట్ శక్తులకు హోల్ సేల్ గా అమ్మేస్తాడని అన్నారు . భువనగిరి బీజేపీ పార్లమెంట్ అభ్యర్థిగా ఉన్న బూర నర్సయ్య గౌడ్ భువనగిరి పార్లమెంటు పరిధిలో చేసిన అభివృద్ధి చూయించి ప్రజల్ని ఓట్లు అడగాలని అన్నారు . బీఆర్ఎస్ , కాంగ్రెస్ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థులు భువనగిరి పార్లమెంట్ పరిధిలో ఏ నియోజకవర్గంలో ఏ సమస్యలు ఉన్నాయో తెలియని అవగాహన లేని వ్యక్తులన్నారు. 35 సంవత్సరాలుగా ప్రజా సమస్యలపై ప్రశ్నించే గొంతుగా ప్రజా ఉద్యమాలలో ఉండి పోరాడిన సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్‌ను ఆశీర్వదించి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల సహాయ కార్యదర్శి వరుకుప్పల ముత్యాలు, కుంభం కృష్ణారెడ్డి, గోస్కొండ రాములు, కట్ట లింగస్వామి, పి శ్రీను, నరసింహ తదితరులు ఉన్నారు.

నార్కట్‌పల్లి : ప్రస్తుతం జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో సీపీఐ(ఎం) భువనగిరి అభ్యర్థి ఎండి జహంగీర్ గెలుపు కార్మికులకు, కర్షకులకు.. అండ నిరుస్తుందని సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎస్ ఆర్ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. మండలంలోని బౌరవాణి గ్రామంలో గురువారం ఆ పార్టీ భువనగిరి పార్లమెంటు అభ్యర్థి ఎండి జహంగీర్ సుత్తి కొడవలి నక్షత్రం



నార్కట్‌పల్లి

గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండి. జహంగీర్ తమ జీవితంలో 35 సంవత్సరాల నుండి పేద మధ్యతరగతి కార్మికుల రైతుల, మైనార్టీలు, హరిజన, గిరిజనుల సమస్యలపై అనేక పోరాటాలు చేసిన వ్యక్తి అన్నారు. సీపీఐ(ఎం) ఎంపీ అభ్యర్థి జహంగీర్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి కల్లూరి కంఠమహేశ్వరం మండల కమిటీ సభ్యులు కృష్ణారెడ్డి, నాగచారి, నరసింహ, పుచ్చకాయ యాదగిరి రెడ్డి, పెద్ది రాములు తదితరులు పాల్గొన్నారు.

చిట్యాలటౌన్ : మండలం లోని వనిపాకల గ్రామంలో గురువారం సీపీఐ(ఎం) ఇంటింటి ప్రచారం నిర్వహించారు . ఈ సందర్భంగా ఈ సందర్భంగా బిజెపి కాంగ్రెస్ చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వివరిస్తూ సిపిఎం పార్టీ అభ్యర్థి జాంగిర్ ని గెలిపించడం ద్వారా చట్టసభల్లో పేదల పక్షాన నిలబడి పేదల హక్కులు కాపాడడం కోసం కృషి చేస్తారని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు అరుణ జ్యోతి, జిల్లా కమిటీ సభ్యులు మల్లం మహేష్, జిట్ట సరోజ, మండల నాయకుల గుడిసె లక్ష్మీనారాయణ ,సత్తయ్య ,పాపయ్య ,షాబుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంటు ఎన్నికల్లో ప్రజల హక్కుల కోసం పోరాడుతున్న సీపీఐ(ఎం) అభ్యర్థిని గెలిపించాలని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య ప్రజలకు పిలుపునిచ్చారు. గురువారం చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలో ఉపాధి హామీ కూలీలను కలిసి భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న జహంగీర్ ను గెలిపించాలని కోరారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉపాధి హామీ నిధులను కోతపెట్టి పెట్టుబడిదారులకు,కార్పొరేట్ సంస్థలకు ఈ నిధులను మళ్లిస్తూ గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి హామీ పనులను తీసేసే ప్రయత్నం చేస్తుందని అన్నారు. బిజెపి ప్రభుత్వానికి ఓటు అనే ఆయుధం ద్వారా తగిన బుద్ధి చెప్పాలంటే పేదలంతా చట్టసభలలో పేదల హక్కుల కోసం పోరాడే సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్ కు అవకాశం కల్పించాలని కోరారు .ఈ కార్యక్రమంలో ఆ పార్టీ చిన్నకాపర్తి గ్రామ శాఖ కార్యదర్శి కోనేటి రాములు, రూపనిఇద్దయ్య, వీరమల్లచంద్రయ్య, మామిళ్ళ వెంకటయ్య, బొమ్మగోని సైదులు తదితరులు పాల్గొన్నారు.

నాంపల్లి : నిరంతరం కష్టజీవుల, కార్మికుల మహిళల పక్షాన ఉండి పోరాడే భువనగిరి సీపీఐ(ఎం) ఎంపీ అభ్యర్థి కామ్రేడ్ ఎండి.జహంగీర్‌ని సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై అమూల్యమైన ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి కోరారు. గురువారం మండలంలోని ఉప్పరిగూడెం, మేళ్ళవాయి గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల మధ్యన చిచ్చు పెడుతూ కులం పేరుతో మతం పేరుతో విభజన చేసే బిజెపి కి ఓట్లు అడిగే హక్కు లేదన్నారు. బిజెపిని గద్దె ధించి ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యుడు కొమ్ము లక్ష్మయ్య, ముఖేష్, పర్వతాలు, కర్నే వెంకన్న లక్ష్మయ్య, సైదమ్మ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

కౌంటింగ్ కేంద్రంలో.. కేంద్ర ఎన్నికల పరిశీలకులు తనిఖీ

- వివరాలను తెలుసుకున్న మనోజ్ కుమార్ మాణిక్ రావు సూర్యవంశి



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని అనిశెట్టి దుప్పలపల్లి వద్ద ఏర్పాటు చేయనున్న లోక సభ ఎన్నికల ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని గురువారం కేంద్ర ఎన్నికల పరిశీలకులు మనోజ్ కుమార్ మాణిక్ రావు సూర్యవంశి, కళ్యాణ్ కుమార్ దాస్, ఆమోగ్ జీవన్, జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన, జిల్లా ఎస్పీ చందనా దీప్తిలతో కలిసి గురువారం తనిఖీ చేశారు. ఈ కౌంటింగ్ కేంద్రంలో ఓట్ల లెక్కింపు కై ఏర్పాటు చేసిన బారికేడింగ్, స్ట్రాంగ్ రూమ్, ఓట్ల లెక్కింపు హాళ్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల సాధారణ పరిశీలకులు మనోజ్ కుమార్ మానిక్ రావ్ సూర్యవంశి ఓట్ల లెక్కింపుకు వినియోగించనున్న టేబుల్లు, పోలింగ్ కేంద్రాలు, సిసి టీవీల ఏర్పాటు తదితర వివరాలను జిల్లా కలెక్టర్, ఎస్పీ ల ద్వారా అడిగి తెలుసుకున్నారు. వారి వెంట పోలీసు అధికారులు, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడి శ్రీనివాసులు, ట్రాన్స్ కో ఎస్ఈ చంద్రమోహన్, పిఆర్ ఈ ఈ భూమయ్య, డిఈ నాగయ్య, కలెక్టరేట్ ఏఓ మోతిలాల్, తదితరులు ఉన్నారు.

ముగ్గురు అభ్యర్థుల నామినేషన్

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గం శాసనమండలి ఉప ఎన్నికలలో భాగంగా మొదటి రోజైన గురువారం ముగ్గురు అభ్యర్థులు నామినేషన్లను దాఖలు చేశారు.స్వతంత్ర అభ్యర్థిగా బండారు నాగరాజు ఒక సెట్ నామినేషన్ ను దాఖలు చేయగా, ప్రజావాణి పార్టీ తరపున పాటి శ్రీకాంత్ రెడ్డి ఒక సెట్, తెలంగాణ సకల జనుల పార్టీ నుండి నందిపాటి జానయ్య ఒక్కో సెట్ నామినేషన్లను దాఖలు చేశారు . ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం వరంగల్, ఖమ్మం,నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గం ఉప ఎన్నికు గురువారం ఉదయం జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి,పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందన ఉదయం నోటిఫికేషన్ జారీ చేశారు. అనంతరం నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. గ్రాడ్యుయేట్ ఎం ఎల్ సి ఎన్నికలలో మొదటి రోజు మొత్తం ముగ్గురు అభ్యర్థులు నామినేషన్లను దాఖలు చేసినట్లు రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందన తెలిపారు.

గంజాయి విక్రయిస్తున్న ఐదుగురి అరెస్టు

- వివరాలు వెల్లడించిన డీఎస్పీ శివరాంరెడ్డి



నవతెలంగాణ-నల్లగొండటౌన్

గంజాయి విక్రయిస్తున్న ఐదుగురు నిందితులను అరెస్టు చేసినట్లు నల్గొండ డీఎస్పీ శివరాంరెడ్డి తెలిపారు. స్థానిక కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. రామన్నపేట మండలం కక్కిరేణి గ్రామానికి చెందిన తెడ్ల సాయికిరణ్(27), నార్కట్‌పల్లి మండలం అక్కెనపల్లి గ్రామానికి చెందిన తాటిపాముల పవన్(26), షేక్ జావిద్(26), చింతకుంట్ల గణేష్ (27), అమ్మనబోలు గ్రామానికి చెందిన బోడ వినోద్కుమార్(25)తో పాటు పరారీలో ఉన్న శ్రీకాకకుళం జిల్లా ఇచ్చాపురం ప్రాంతానికి చెందిన కిరణ్, ఆశిశ్ లతో కలిసి ఒక ముఠాగా ఏర్పడి శ్రీకాకులం నుంచి గంజాయి కేజీ ప్యాకెట్లు కొనుగోలు చేస్తూ మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన యువకులతో పాటు స్థానికంగా ఉన్న కళాశాలల విద్యార్థులకు గ్రాముల్లో ప్యాకెట్లు తయారు చేసి అమ్మకాలు చేస్తూ వచ్చిన డబ్బును సమానంగా పంచుకుంటున్నారు. అందులో భాగంగా ఐదుగురు నిందితులు రూ.40వేలు పెట్టుబడి పెట్టి శ్రీకాకుళం నుంచి బుధవారం ఉదయం 3కేజీల గంజాయిని తెచ్చి అక్కెనపల్లి గ్రామ శివారులో పంచుతుండగా వారిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. వారి నుంచి రూ.31,500 విలువ చేసే గంజాయి, ఐదు ఫోన్లు, ఒక హుక్కాపాట్ స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ చెప్పారు. ఈ కార్యక్రమంలో నార్కట్‌పల్లి సీఐ నాగరాజు, ఎస్సైలు అంతిరెడ్డి, సురేష్, సిబ్బంది మధు, గిరిబాబు, తిరుమల్, శివశంకర్, శ్రీనివాస్, రమేశ్ పాల్గొన్నారు.

విద్యార్థులకు సన్మానం

నవతెలంగాణ-దేవరకొండ



బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్, పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు గురువారం స్థానిక కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ఘనంగా సన్మానించారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్, పిఏసిఎస్ తిమ్మాపురం చైర్మన్ కొండ్ర శ్రీశైలం యాదవ్, స్థానిక కౌన్సిలర్ కొండ్ర మల్లేశ్వరి అత్యంత ప్రతిభావంతులైన విద్యార్థులను శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెనకబడ్డ ప్రాంతంలో మధ్యతరగతి నిరుపేద కుటుంబాల నుంచి వచ్చి సాధారణ మైనటువంటి స్కూల్లో ,కళాశాలలో చదివి రాష్ట్రస్థాయిలో అత్యున్నత ప్రతిభ కనపరచడం ఈ ప్రాంతానికి గర్వకారణం అన్నారు . సన్మానం పొందిన వారిలో టి. హఫసా తబస్సుమ, వి. శ్రీ వసుద, కె. తనుశ్రీ , పి.పూజిత , ఏ. మేఘన, టి. శ్రావణి, జి.శివాని , పదవ తరగతిలో ఏ. రిషిత, జి. మనస్విని, వేణు , అయేషా సిద్ధిఖ,అయేషా అంజూమ్, పి.అక్షయ , నక్షత్ర రాథోడ్ ,కె.కావేరి, ఎన్. సోనియా, యం. సౌందర్య ఎస్. స్పందన, ఎన్. జీవన్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు చోల్లేటి భాస్కరాచారి, రాచమల్ల నాగయ్య, ఎన్ వి టి, కూరెళ్ళ కృష్ణమాచారి, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం లింగయ్య, అంకం చంద్రమౌళి, యేకుల సురేష్, బుచ్చయ్య ఇరగదిండ్ల కృష్ణ,కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రిన్సిపాల్ సీ.రాజ్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించాలని ప్రచారం

నవతెలంగాణ-నకిరేకల్

భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని వివిధ వార్డులలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పార్టీ నాయకులు కార్యకర్తలు పని చేయాలని సూచించారు ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్, బి జి ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బచ్చుపల్లి గంగాధర్ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు , స్థానిక కౌన్సిలర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు .



క్యామ మల్లేష్ ను గెలిపించండి :చిరుమర్తి

నవతెలంగాణ-నకిరేకల్

భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి క్యామ మల్లేష్ యాదవ్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య నకిరేకల్ పట్టణంలో ఒకటి రెండవ వార్డులలో గురువారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్, నాయకులు సామ శ్రీనివాసరెడ్డి, చౌగోని శంకర్ తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి పరామర్శ

నకిరేకల్ పట్టణంలోని ఒకటో వార్డుకు చెందిన పొడుగు లక్ష్మయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు గురువారం మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆ కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలిపారు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉన్నారు.

కుమారుని విగ్రహం పెట్టిన తండ్రి

నవతెలంగాణ-త్రిపురారం

త్రిపురారం మండలం రాగడప గ్రామ పరిధిలోని పెద్ద తండాకు చెందిన నేనావత్ గోవింద్ కుమారుడు నితిన్ నాయక్ ఇటీవల అనారోగ్యం కారణంగా మృతి చెందాడు కుమారుడి మరణం తట్టుకోలేక అతడి రూపాన్ని మరచిపోలేని తండ్రి కుటుంబ సభ్యులు నితిన్ నాయక్ శిలా విగ్రహం ను ఏర్పాటు చేసి గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,బొల్లం వెంకటేశ్వర్లు,రవి, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

నేడు నల్లగొండకు హరీశ్‌రావు

- చండూర్, నల్లగొండలో రోడ్ షోకు రాక
- ఏర్పాట్లు పరిశీలించినమాజీ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్ రెడ్డి,గాదరి కిశోర్



నవతెలంగాణ-నల్లగొండటౌన్

మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు శుక్రవారం నల్లగొండ జిల్లాకు రానున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లే శీను గెలిపించాలని కోరుతూ చండూర్లో సాయంత్రం 5 గంటలకు రోడ్‌షో నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ప్రజలనుద్దేశించి ప్రసంగించనున్నారు. ఆ తర్వాత సాయంత్రం 6గ బీఆర్ఎస్ నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి కృష్ణారెడ్డిని గెలిపించాలని కోరుతూ నల్లగొండ జిల్లా కేంద్రంలో రోడ్ షో చేపట్టనున్నారు. హైదరాబాద్ రోడ్ వివేకానంద విగ్రహం నుంచి క్లాక్ టవర్ వరకు సాగనున్న రోడ్ షోలో హరీశ్‌రావు మాట్లాడనున్నారు. ఈ సందర్భంగా గురువారం నల్లగొండలో ఏర్పాట్లను మాజీ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్ రెడ్డి, గాదరి కిశోర్కుమార్, హుజూర్‌నగర్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నర్సింహారెడ్డి పరిశీలించారు. వారి వెంట నల్లగొండ మాజీ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, నాయకులు జమాల్ ఖాద్రి, వట్టి పల్లి శ్రీనివాస్, గంజి రాజేందర్ తదితరులు ఉన్నారు.

మహమ్మద్ గఫార్ మృతికి సంతాపం

నవతెలంగాణ-నకిరేకల్

మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డు చెందిన మహమ్మద్ గఫర్ అనారోగ్యంతో మృతి చెందారు. గురువారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ ఆయన మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట సీనియర్ కాంగ్రెస్ నాయకుడు యం.డి అంజద్ షరీఫ్ , యం.డి సర్వర్ మియా , అబ్దుల్ మజీద్ , మొహమ్మద్ ఎజాజ్ , యం.డి జహీర్ , యం.డి యూసుఫ్ తదితరులు నివాళులర్పించారు.

నిలువ నీడ లేదు.. తాగ నీళ్లు లేవు..!

- ఇబ్బందులు పడుతున్న ఉపాధిహామీ కూలీలు
- కలెక్టర్ ఆదేశాలు భే..ఖాతారు..

నవతెలంగాణ-పెద్దవూర

వేసవి దృష్ట్యా ఉపాధి హామీ కూలీలకు తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని కలెక్టర్ ఆదేశాలను అధికారులు తుంగలో తొక్కుతున్నారు.వేసవి ఎండలు మండుతున్నందున పనిదగ్గర టార్పాలిన్‌తోగానీ, కొబ్బరి ఆకులతో గాని టెంట్లతో గాని నీడ సదుపాయం,కూలీల పని ప్రదేశంలో ఫస్ట్ ఎయిడ్ సదుపాయం,తాగునీరు కల్పించాలని అధికారులకూ ఆదేశాలు జారీ చేశారు. 2024-25 బడ్జెట్ ప్రకారం 80లక్షల పనిదినాలు మొత్తంలో 80శాతం ఏప్రిల్, మే, జూన్ నెలల్లో పూర్తి చేయాలని అధికారులు తెలిపారు.ప్రతి కుటుంబానికి వంద రోజులు పనిదినాలు కల్పించాలని, రూ..300 వేతనం రోజుకి అందేవిధంగా చర్యలు తీసుకోవాని ఆదేశాల జారీ చేసినా వాటిని అధికారులు తుంగలో తొక్కుతున్నారు.

-పెద్దవూర మండలం లో

మండలం లో ఉపాధి హామీ కింద పని చేస్తున్న కూలీలకు సరైన వసతులు లేక ఇబ్బంది పడుతున్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లోనూ ఉపాధి హామీలో పనులు చేస్తున్న కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. పని ప్రాంతంలో ఎండ నుంచి ఉపశమనం పొందేందుకు గాను టెంట్లు, తాగేందుకు నీటి వసతి, గాయాలైతే ఫస్ట్‌ఎయిడ్ కిట్లు ఇవేవి అందుబాటులో లేక కూలీలు ఇబ్బంది పడుతున్నారు. ఎర్రటి ఎండలో పని చేసిన కూలీలు కొద్దిసేపైనా సేద తీరడానికి టెంట్లు వేయాల్సి ఉంది. కానీ ఎక్కడ టెంట్లు వేయకపోవడంతో కూలీలకు స్థానికంగా నిల్వ నీడ కరువవుతోంది. కనీసం తాగేందుకు మంచి నీళ్లు కూడా ఏర్పాటు చేయడం లేదు. ఇంటివద్ద నుంచే తెచ్చుకున్న నీళ్లు గంటలోనే అయిపోతున్నాయి. నీళ్లు ఏర్పాటు చేయక తక్లడిల్లు తున్నారు. కొద్దిసేపు సేద తీరుటకు కూడా నీడకు టెంట్లు ఏర్పాటు చేయడం లో అధికారులు పూర్తిగా విఫలం అయ్యారు.నాయినవానికుంట చెరువులో చెరువులో ఉపాధి కూలీలు పూడిక తీసి ఆ మట్టిని ట్రాక్టర్ల ద్వారా రైతుల పొలాలకు తరలిస్తున్నారు. అదేవిదంగా పాల్తీ తండాలో మండు టెండలో ఉపాధి పనులు చేస్తున్నారు. ఈ క్రమం లో 42 డిగ్రీల ఎండలకు కూడా కూలీలకు నిలువ నీడలేక



అల్లాడిపోతున్నారు.దీంతో చెట్ల కింద, ట్రాక్టర్ వాహనాల కింద కొందరు సేద తీరుతున్నారు. దూర ప్రాంతాల్లో పని చేసేందుకు రవాణా వసతి కల్పించాలన్న నిబంధన ఉన్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదన్న విమర్శలు వస్తున్నాయి. ఉపాధి హామీ కూలీలు మండుటెండులను సైతం లెక్క చేయకుండా కనీస సౌకర్యాలు కల్పించనప్పటికీ కూడా పనులు చేస్తున్నా సమయానికి డబ్బులు అందడం లేదని కూలీలు ఆరోపిస్తున్నారు. ఇప్పటి కైనా అధికారులు స్పందించి పని ప్రాంతాల్లో తాగునీళ్ల,నీడకు టెంట్లు ఏర్పాటు, గాయాలైతే ఫస్టు ఎయిడ్ కిట్లు,ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఏర్పాట్లు చేయాలని ఉపాధి కూలీలు కోరుతున్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
శుక్రవారం | మే 03, 2024 | www.navatelangana.com

పోలింగ్ స్టేషన్లను పరిశీలించిన ఎంపీడీవో



నవతెలంగాణ-నాగారం

వచ్చే పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో భాగంగా మండల పరిధిలోని పోలింగ్ స్టేషన్లను ఎంపీడీవో దారా శ్రీనివాస్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో దారా శ్రీనివాస్మాట్లాడతు పోలింగ్ స్టేషన్లో మౌలిక వసతుల కల్పన కోసం పరిశీలించినట్లు ఆయన పేర్కొన్నారు ప్రతి పోలీస్ స్టేషన్లో ఫర్నిచర్స్ కరెంటు సరఫరా ర్యాంప్ వాటర్ లైటింగ్ టాయిలెట్స్ ఇలా మౌలిక వసతులు అన్ని ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి భవాని బిఎల్వోలు పాల్గొన్నారు.

హోమ్ ఓటింగ్ ప్రక్రియ నేటి నుండి ప్రారంభం

నవతెలంగాణ-కోదాడరూరల్



నల్లగొండ పార్లమెంటు ఎన్నికల ఓటింగ్ ప్రక్రియ ఈనెల 3,4 తేదీ ల్లో నిర్వహిస్తున్నట్లు ఆర్డిఓ సిహెచ్ సూర్యనారాయణ గురువారం ఒక ప్రకటన లో తెలిపారు.85 సంవత్సరాలు పై బడిన వృద్ధులు, 40 శాతం కంటే ఎక్కువగా ఉన్న వికలాంగులు పోస్టల్ బ్యాలెట్ కు దరఖాస్తు చేసుకున్న వారికి పోలింగ్ బృందాలు ఇళ్ల కు వెళ్లి ఓట్లు వేయిస్తారని తెలిపారు. ఉదయం ఏడు గంటల సాయంత్రం ఐదు గంటల వరకు పోలింగ్ బృందాలు ఆయా మండలాల్లో పోలింగ్ స్టేషన్ల క్రమంలో ఓటింగ్ ప్రక్రియ నిర్వహిస్తారని తెలిపారు. హెూమ్ ఓటింగ్ ప్రక్రియ కు పోలీసులు, ఎన్నికల సిబ్బంది పోలింగ్ స్టేషన్ కేటాయించబడిన ఏజెంట్లులు సమర్థవంతంగా ఓటింగ్ ప్రక్రియను నిర్వహించుకుని కావాలని కోరారు. బిఎల్ ఓలు హెూమ్ ఓటింగ్ ఓటర్ల కు ముందస్తు సమాచారం ఇవ్వాలని కోరారు.

నిప్పుల కొలిమి

- రోహిణి కార్తె రాక ముందే ఉక్కిరి బిక్కిరి
- మండే ఎండలతో అవస్థలు పడుతున్న ప్రజలు
- దాహార్తి తో ప్రజల ఇక్కట్లు
- రోడ్లన్నీ నిర్మానుష్యం 45 డిగ్రీలకు చేరిన ఉష్ణోగ్రత

నవతెలంగాణ-సూర్యాపేట



జిల్లాలో మండే ఎండలు నిప్పుల కొలిమిగా మారాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి ఎండలు ఆది నుండే దంచి కొడుతున్నాయి. ఉదయం ఎనిమిది గంటలు దాటిందంటే బయటకు రావాలంటే ప్రజలు జంకుతున్నారు. పిల్లలు, వృద్ధుల పరిస్థితి దారుణంగా మారింది .మండే ఎండలను భరించలేక ప్రజలు ఇళ్లకే పరిమిత మవుతున్నారు. కొన్ని రోజుల నుండి ఎండలు 40 డిగ్రీల నుండి ఏకధాటిగా 43 కు పెరుగుతూ ప్రజలను ఉక్కిరి బిక్కిరి చేస్తూ వచ్చినది. ఒండు మూడు రోజుల నుంచి 45 డిగ్రీలకు ఉష్ణోగ్రత చేరడంతో ప్రజలు అల్లాడిపోతున్నారు. మునగాల లో మాత్రం రీకార్డు స్థాయిలో 46 డిగ్రీలకు ఉష్ణోగ్రత చేరింది. రోహిణికార్తె జొరబడక ముందే మండే ఎండలు దంచికొడుతున్నాయి. ఉదయం నుండే ఎండలు నిప్పుల కొలిమిగా మారాయి. మధ్యాహ్నం వరకు ఆ వేడి అధికమై ప్రజలను అతలాకుతలం చేస్తోంది. పలు అవసరాల నిమిత్తం గ్రామ ప్రాంతాల నుండి పట్టణాలకు వచ్చే ప్రజలు దాహార్తి తో అలమటిస్తున్నారు. పట్టణంలో మాత్రం స్వచ్ఛంద సంస్థలు అక్కడక్కడా చలి వేంద్రాలు ఏర్పాటు చేయడంతో ప్రజలు కొంత మేరకు ఉపశమనం పొందుతున్నారు. జిల్లా కేంద్రంలో ఉష్ణోగ్రతల్లో పెనుమార్పులు చోటు చేసుకున్నాయి. ప్రభుత్వం హరితహారం పేరుతో కోట్లు ఖర్చు చేస్తున్నప్పటికీ సరైన ఫలితాలు రాక అటవీ శాతం తగ్గి ఎండలు పెరుగుతున్నాయి. ప్రధానంగా జిల్లాలో అటవీ శాతం 5.88 శాతం కూడా లేకపోవడం గమనార్హం.దీంతో పర్యావరణ విపత్తులు తలెత్తుతున్నాయి. అదే విధంగా వర్షపాతం తగ్గి భూగర్భంలో జలాలు పడిపోతున్నాయి. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో సిసి రోడ్ల నిర్మాణం విస్తరించడంతో సూర్యుడి కిరణాలు భూమిని చేరకుండా సిసి రోడ్లకు చేరుకున్న వేడి భూమిలోకి వెళ్లకపోవడంతో ఉష్ణోగ్రత పెరుగుతుంది. గతంలో మట్టి రోడ్లు ఉండేవి. అందుకనుగుణంగా వర్షం పడగానే వర్షపు నీరు మట్టిలోకి ఇంకి చల్లగా ఉండేది. కానీ నేటి పరిస్థితి అందుకు భిన్నంగా మారింది. జిల్లాలోని పట్టణ ప్రాంతాలైన సూర్యాపేట, కోదాడ ,హుజూర్నగర్, నేరేడుచర్ల, తిరుమలగిరిలో అత్యధికంగా ఏసీలు వినియోగిస్తున్నారు. స్థోమత కలిగిన వారు ఏసీలు పెట్టడంతో కూడా ఉష్ణోగ్రత పెరుగుతుంది. కాగా రోహిణీ కార్తెలో ఎండల వేడిమికి రోళ్ళు కూడా పగులు తాయనే సామెత ఉన్న విషయం విదితమే.ప్రస్తుతం పరిస్థితులు చూస్తే రోహిణి కార్తె రాకముందే ఇప్పుడు అదే జరిగేటట్లుగా కనిపిస్తుంది. ఎండల వేడిమి ప్రజలను ఠారెత్తిస్తోంది. పట్టణాల్లోని ప్రధాన రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారాయి. వ్యాపార సంస్థలన్నీ ప్రజలు లేక బోసిపోతున్నాయి. మరో వారం రోజుల వరకు మండే ఎండల ప్రభావం ఉండే అవకాశాలు ఉన్నాయి. అప్పటివరకు ప్రజలు, పిల్లలు అధికంగా ఇంట్లో ఉండాలని అత్యవసర పనులపై బయటికి వెళ్ళితే అందుకు అనుగుణంగా రక్షణ దుస్తులు ధరించాలని వైద్యులు పేర్కొంటున్నారు. అదేవిధంగా వడదెబ్బ తలగకుండా అప్పుడప్పుడు ఓఆర్ఎస్ పాకెట్ల పొడిని నీటిలో కలుపుకుని తాగాలని సూచిస్తున్నారు. ఇంట్లో, బయట వేడిమితో తట్టుకోలేక వృద్ధులు, చిన్నారులు అల్లాడుతున్నారు. ఈ నెల 25 వ తేదీన రోహిణి కార్తె జొరబడనున్నది.అప్పటికి ఎండల దాటి ఏ మెరకకు ఉంటుందో నని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. కాగా ఆడప దడప వచ్చే తుఫాన్ ప్రభావం వల్ల వాతావరణం చల్ల బడేది.కానీ ప్రస్తుతం ఆ పరిస్థితి కనిపించడం లేదు. కాగా జూన్ 8 న మృగశిర కార్తె సందర్భంగా తొలకరి జల్లులు పడే అవకాశాలు ఉన్నట్లు పలువురు పేర్కొంటున్నారు. ఈ క్రమంలో ప్రజలు చల్లదనం కోసం వర్షాల రాక కై ఆతృతగా ఎదురుచూస్తున్నారు.

మతోన్మాద బీజేపీ ప్రభుత్వాన్ని ఓడించండి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి

నవతెలంగాణ-నూతనకల్



పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాద బీజేపీని ఓడించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో ఎన్నికల ప్రచార రథాలను ఆమె జెండా ఊపి ప్రారంభించి అనంతరం చిల్పకుంట్ల,ఎడవెల్లి, వెంకేపల్లి గ్రామాలలో ఇంటింటికి ప్రచారాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడుతూ భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం అభివృద్ధి కావాలంటే ఎండి జహంగీర్ గెలుపు ద్వారానే సాధ్యం అవుతుందన్నారు. బీజేపీ గత పది సంవత్సరాల కాలంలో ప్రజలు చెమటోర్చి సంపాదించిన డబ్బును జీఎస్టి పేరుతో పన్నుల రూపంలో వచ్చిన సంపదను కొద్ది మంది పెట్టుబడుదారులకు కట్టబెడుతూ బడా పెట్టుబడిదారులకు వేలకోట్ల రూపాయలు బ్యాంకుల్లో అప్పులు రద్దు చేశారని, ప్రభుత్వ రంగానికి సంబంధించిన సంస్థలను ప్రైవేటీకరణ చేస్తున్నారని, ప్రైవేటీకరణలో రిజర్వేషన్లు రద్దు అవుతాయని కింది స్థాయి ప్రజలకు ఉద్యోగ అవకాశాల్లేకుండా పోతాయని అన్నారు, పార్లమెంట్ లో 400 సీట్లు గెలిస్తే రాజ్యాంగాన్ని మార్చే ఆలోచనలో బీజేపీ ప్రభుత్వం ఉందని, మతం పేరుతో ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతు పార్లమెంట్లో ఎన్నికల్లో గెలవాలని చూస్తున్నారని, స్వాతంత్ర సమరయోధులకు ఇతర వ్యక్తులకు మతం రంగు పుస్తూ చరిత్రను వక్రీకరిస్తున్నారని అన్నారు. దేశంలో నిరుద్యోగము, అధిక ధరలు పెరిగిపోయాయని విమర్శించారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి,సిపిఎం జిల్లా కమిటీ సభ్యులుపులుసు సత్యం,వేల్పుల వెంకన్న,జిల్లా పల్లి నరసింహారావు,కొప్పుల రజిత మండల కమిటీ సభ్యులు బొజ్జ శ్రీను,తోట్ల లింగయ్య, నాయకులుగజబెల్లి శ్రీనివాస్ రెడ్డి,జటంగి లింగయ్య,ఎర్ర ఉప్పల్ రెడ్డి,పులసరివెంకట ముత్యంతదితరులు పాల్గొన్నారు.

బీజేపీని, బీఆర్ఎస్‌ను ఎన్నికల్లో ఓడించాలి

- మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-మోతే



కులమతాల పేరుతో హిందూ ముస్లిం మైనార్టీల మధ్య చిచ్చుపెట్టి దేశ విభజనకుతంత్రాలతో పార్లమెంటు ఎన్నికల్లో ఓట్ల కోసం ముందుకు వస్తున్న బీజేపీని స్వార్థ రాజకీయాలతో ముందుకు వస్తున్న బి.ఆర్.ఎస్ కు తగిన బుద్ధి చెప్పాలని నల్గొండ మాజీ పార్లమెంటు సభ్యులు రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఓటర్లకు పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో ఎన్నికల ప్రచార సభ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కీసర సంతోషి రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి బీజేపీఓట్ల అడగటానికి గొప్ప గొప్ప ప్రగల్బాలతో ప్రచారానికి వస్తున్నారని నిలదీయాలని కోరారు .బీఆర్ఎస్ పార్టీ నుండి గత మంత్రి జగదీశ్ రెడ్డి ఓట్ల కోసం నియోజకవర్గంలో తిరుగుతున్నారని ఆయన నియోజకవర్గానికి ఏమి మేలు చేశా రో మీరే చెప్పాలని ప్రజలను కోరారు. ప్రస్తుత సమయంలో బీఆర్ఎస్ పరిస్థితి ప్రశ్నార్థకంగా మారిందన హేళన చేశారు. కోదాడ నియోజకవర్గానికి శ్రీరామ్ సాగర్ జలాలు నియోజకవర్గంలోని మోతే మునగాల నడిగూడెం మండలానికి జలాలు రానివ్వని పరిస్థితి ఉండేదన్నారు. మోతే మండలం నుండి గత శాసనసభ ఎన్నికల కంటే పార్లమెంటు ఎన్నికల్లో ఎక్కువ ఓట్లు రఘు వీర్ రెడ్డికి వేయించాలని నాయకులను కోరారు. సీపీఐ(ఎం), సీపీఐ, టీడీపీ బలపరిచిన పార్లమెంట్ అభ్యర్థి రఘువీరారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించారన్నారు. ఈ సందర్భంగా పూలమాలలతో నాయకులు సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి, పార్లమెంట్ అభ్యర్థి కుందూరు రఘువీరారెడ్డి ,మాజీ ఎమ్మెల్యే చందర్రావు ,మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి ,నాయకులు పాండురంగారావు, లక్ష్మీనారాయణ రెడ్డి ,కృష్ణయ్య యాదవ్ ,భయ్యా నారాయణ యాదవ్ ,ఎంపీపీ ముప్పాని ఆశ శ్రీకాంత్ రెడ్డి ,జెడ్పిటిసి పందిళ్ళపల్లి పుల్లారావు, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు ,మండల కార్యదర్శి ముల్కూరు గోపాల్ రెడ్డి ,ముదిరెడ్డి మధుసూదన్ రెడ్డి ,నూకల మధుసూదన్ రెడ్డి, మైనంపాటి గురువారెడ్డి ,ఎస్టీ కార్పొరేషన్ అభివృద్ధి చైర్మన్ ఆంగోతు నాగు నాయక్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-అర్వపల్లి

మండలంలోని కోడూరు గ్రామంలో పార్లమెంటరీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ప్రచారానికి ముఖ్యఅతిథిగా భువనగిరి పార్లమెంట్ అసెంబ్లీ ఇంచార్జ్ సామా అభిషేక్ రెడ్డి గారులి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియు వైస్ ప్రెసిడెంట్ దేశగాని పాపయ్య గౌడ్, మాజీ ఎంపీటీసీ ఎస్ కే రషీద్, మాజీ సర్పంచ్ గయ్యని బాబు, గ్రామ శాఖ అధ్యక్షుడు సామ రవీందర్ రెడ్డి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు, సంగు వెంకన్న,సంగు సోమయ్య, బొర్ర వెంకన్న,చంచల శ్రీనివాస్, పేర్ల గిరి యాదవ్, పేర్ల వెంకన్న,సంగు జానయ్య, మారోజు బ్రహ్మచారి,దేశిగాని వెంకన్న,బాకు మల్లయ్య,పేర్ల రవీందర్, కోమటిరెడ్డి నర్సిరెడ్డి పాల్గొన్నారు.

ప్రజా ఉద్యమ నాయకుడు జహంగీర్‌ను గెలిపించండి

- కొలిశెట్టి యాదగిరిరావు

నవతెలంగాణ-తుంగతుర్తి



మే 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాద కార్పోరేట్ బిజెపిని ఓడించాలని,శ్రామిక ప్రజల హక్కుల కోసం పోరాడుతున్న,ప్రజా ఉద్యమ నాయకుడు ఎండి జహంగీర్ ను గెలిపించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు కోరారు. గురువారం మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామంలో సిపిఎం ఇంటింటి ప్రచారంలో భాగంగా ప్రజలకు అందుబాటులో ఉండే ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేసే జహంగీర్ కు ఓటు వేయాలని సూచించారు.10 సంవత్సరాల పాటు పాలన కొనసాగించిన బిజెపికి ముగింపు పలకాలని,అధిక ధరలు, నిరుద్యోగం,ఆర్థిక సంక్షోభం వల్ల పేద మధ్య తరగతి ప్రజలు తీవ్ర కష్టాల పాలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు.ఎలక్ట్రోల్ బాండ్స్,పెద్ద నోట్ల రద్దు,రఫెల్ యుద్ధ విమానాల కొనుగోలులో బిజెపి అవినీతి చర్యలకు పాల్పడిందని అన్నారు.లక్షలాదిమంది రైతులు మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల ఆత్మహత్యలు చేసుకున్నారని విమర్శించారు.కార్మికులకు కనీస వేతనాలు పెంచకుండా పని గంటలు పెంచి భారాలు మోపిందని అన్నారు.మోడీ మరల అధికారంలోకి వస్తే ఈ దేశంలో ప్రజాస్వామ్యం మంట కలుస్తుందని,ఎస్సీ, ఎస్టీ,బీసీలకు అమలవుతున్న రిజర్వేషన్లను రద్దుచేసి,అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని మార్చి, మనువాదాన్ని అమలు చేసి, పీడిత ప్రజలను దోపిడీకి గురి చేస్తారని విమర్శించారు. నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతున్న సిపిఎం అభ్యర్థి మహమ్మద్ జహంగీర్ కు ప్రజలంతా ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు బుర్ర శ్రీనివాస్,పార్టీ సీనియర్ నాయకురాలు తాటి విజయమ్మ, లింగయ్య, మిట్టగడుపుల లచ్చయ్య, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీని ఓడించాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-మునగాల



రాబోయో పార్లమెంటు ఎన్నికల్లో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని ఓడించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. గురువారం పార్టీ కార్యాలయంలో పార్టీ మండల కమిటీ సమావేశం నిర్వహిం చారు. 10ఏండ్లుగా బీజేపీ ప్రభుత్వం కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తుందని ఆరోపించారు. దేశ సంపదను అదాని అంబానీ లకు దోచి పెడుతుందని విమర్శించారు. అన్ని రకాల వస్తువుల ధరలను పెంచి పేదలపై భారాలు మోపుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగ మూలసూత్రాలను తుడిచి వేయడానికి బిజెపి ప్రభుత్వం ప్రయత్నిస్తుందని చెప్పారు. మోదీ పదేళ్ళ పాలనలో దేశంలో ప్రజా స్వామ్యానికి లౌకిక వాదానికి సమాఖ్య స్ఫూర్తికి నష్టం కలిగించే ప్రయత్నం చేసిం దన్నారు. పదేళ్ళలో అదాని ఆస్తి 60 వేల కోట్ల నుంచి 16లక్షల కోట్లకు ఎలా పెరిగిందని ప్రశ్నించారు. మోదీ ప్రదాని అయినప్పుడు దేశంలో వెయ్యి కోట్ల ఆస్తి వున్న వాళ్ళు రెండు వందల మంది వుంటే ఇప్పుడు వారి సంఖ్య వేలలోకి పెరిగి పోయిందన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని ఓడించేందుకు ఇండి యా కూటమి తో సిపిఐఎం కలిసి పని చేస్తుందని తెలిపారు.ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగర్జున్ రెడ్డి.పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యు లు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు దేవరం వెంకటరెడ్డి,పా ర్టీ మండల కార్యదర్శి చందా చంద్ర య్య, నాయకులు షేక్ సైదా, జూలకం టి కొండారెడ్డి,వీరబోయిన వెంకన్న,జూ లకంటి విజయలక్ష్మి,స్వరాజ్యం దేశిరెడ్డి స్టాలిన్ రెడ్డి, పాల్గొన్నారు.

అదనపు బియులకు ఎఫ్ఎల్‌సి నిర్వహణ

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. వెంకట్రావ్

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



జిల్లాకు చేరుకున్న అదనపు బియులను ఈవీఎం గోదాంలో ఎఫ్ఎల్సి చేపట్టామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ అన్నారు. గురువారం కలెక్టరేట్ ఆవరణలో ఉన్న ఈవీఎం గోదాం లో చేపట్టిన ఎఫ్ఎల్సి నిర్వహణను ఎస్పీ రాహుల్ హెగ్డే, అదనపు కలెక్టర్లు సి హెచ్. ప్రియాంక, బిఎస్ లత లతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నల్గొండ, భువనగిరి పార్లమెంట్ నియోజక వర్గాలలో పోటీ అభ్యర్థులు ఎక్కువగా ఉన్నందున ఎన్నికల సంఘం ఆదేశాలమేరకు జిల్లాకు 1200 అదనపు బి.యు లను తెప్పించి 12 మంది ఈసిఐఎల్ ఇంజనీర్ల తో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో మొదటి రోజు ఎఫ్ఎల్సి చేపట్టడం జరిగిందని తదుపరి ర్యాండమైజేషన్ అలాగే సెగ్రిగేషన్ తదుపరి నియోజక వర్గాలకు పంపించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ లు సూర్యాపేట వేణు వేణుమాధవ్, కోదాడ సూర్యనారాయణ, హుజూర్ నగర్ శ్రీనివాస్, బి.ఆర్.ఎస్. పార్టీ నుండి సవరాల సత్యనారాయణ, బి.జే.పి. నుండి అబిడ్, బి.యస్.పి. నుండి స్టాలిన్ లు ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాస రాజు, ఏ.ఓ సూదర్శన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఎర్ర జెండా పేదలకు అండ

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు

నవతెలంగాణ-మోతే

పేద ప్రజలకు అండ ఎర్రజెండా అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు అన్నారు. గురువారం సీపీఐ(ఎం) మోతే గ్రామ శాఖ ఆధ్వర్యంలో మేడే వారోత్సవాల భాగంగా అమరజీవి ఎడమచంద్ర రెడ్డి స్మారక స్తూపం వద్ద ఆ పార్టీ పార్టీ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఉన్న కార్మిక వర్గం జరుపుకొని ఏకైక పండగ మేడే అన్నారు.కార్మికుల రక్తం నుండి పుట్టింది ఎర్రజెండా మాత్రమే అన్నారు. నేటికీ అనేక దేశాలలోఎర్రజెండాపాలన కొనసాగిస్తూ అభివృద్ధిలో దూసుకుపోతుందన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాద బిజెపిని ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి ములుకూరి గోపాల్ రెడ్డి, ఆ పార్టీ సీనియర్ నాయకులు గుంట గాని యేసు, గ్రామ కార్యదర్శి దోసపాటి పెద్ద శ్రీను, మండల కమిటీ సభ్యులునాగం మల్లయ్య, జిల్లపల్లి నాగయ్య, పార్టీ సభ్యులు అండం వెంకటమ్మ, ఎడమ పద్మ, వ్యవసాయ కార్మిక సంఘం నాయకురాలు జంపాల స్వరాజ్యం, దోసపాటి చిన్న శ్రీను,రాములు,మల్లయ్య వెంకన్న బిక్షం తదితరులు పాల్గొన్నారు.

వసూలు కానీ సీఎంఆర్ బియ్యం

నవతెలంగాణ-హుజూర్‌నగర్



ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని కొంతమంది రైస్ మిల్లర్ల నిర్లక్ష్యం సివిల్ సప్లై అధికారుల అవినీతి రాజకీయ నాయకుల జోక్యం మూలంగా గత రెండు సంవత్సరాలుగా ప్రభుత్వం నిర్దేశించిన సీఎం ఆర్ బియ్యం వసూలు కావడం లేదు ప్రతి సంవత్సరం వర్షాకాలం యాసంగి సీజన్లో ప్రభుత్వానికి రావలసిన సీఎం వసూలు కాకపోవటంతో కోట్లాది రూపాయల సీఎం ఆర్ బియ్యం మిల్లర్లు బకాయి పడుతున్నారు సివిల్ సప్లై అధికారుల పర్యవేక్షణ కొరవడం కొంతమంది పైఅధికారులు ఒత్తిడి వలన మరియు అధికారుల అవినీతి మూలంగా సరైన రీతిలో అధికారులు సీఎంఆర్ బియ్యం ఇవ్వని రైస్ మిల్లు యజమానులపై చర్యలు చేపట్టకపోవడంతో సిఎంఆర్ బియ్యం బకాయిలు పెరుగుతున్నాయి. సిఎంఆర్ బియ్యం పెట్టని మిల్లు యజమానులకు అధికారులు ఫోన్లో చేయడం నోటీసులు ఇవ్వడం వరకే పరిమితమయ్యారు క్షేత్రస్థాయిలో పూర్తిస్థాయిలో చర్యలు చేపట్ట లేకపోయారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో వానాకాలం (2023-2024) మార్చి నాటికి వసూలు అయినవి మెట్రిక్ టన్నులు నల్లగొండ 2,16,245 మెట్రిక్ టన్నులు వసూలు లక్ష్యం కాగా 23,954 మెట్రిక్ టన్నులు మాత్రమే వసూలు అయ్యాయి అదేవిధంగా సూర్యాపేట జిల్లాలో 1,39,436 మెట్రిక్ టన్నుల బియ్యం లక్ష్యం కాగా 2,029 మెట్రిక్ టన్నులు వసూల్ అయ్యాయి అదేవిధంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో 1,77,682 మెట్రిక్ టన్నులు వసూలు కావలసి ఉండగా 13,717 మెట్రిక్ టన్నులు మాత్రమే వసూలు అయ్యాయి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వానాకాలం లక్ష్యం 5,33,369 మెట్రిక్ టన్నులు ఉన్నది ఇప్పటివరకు మిల్లర్ల నుంచి సుమారు 40,000 మెట్రిక్ టన్నులు మాత్రమే సిఎంఆర్ బియ్యం వసూలు అయింది ఉమ్మడి జిల్లాలో వానకాలం లక్ష్యంలో నల్లగొండ జిల్లా 11శాతం పెట్టగా యాదాద్రి భువనగిరి ఎనిమిది శాతం పెట్టారు ఇక సూర్యపేట జిల్లా మిల్లర్లు మాత్రం 1 శాతం మాత్రమే పెట్టడం విడ్డూరంగా ఉంది ప్రభుత్వం మే 15 వరకు పూర్తిస్థాయిలో సీఎం ఆర్ బి బియ్యం పెట్టాలని గడువు పెట్టి నోటీసులు ఇచ్చారు కొంతమంది పాత సీఎం ఆర్ బియ్యం కూడా పెట్టాలి. వారికి ధాన్యం కేటాయింపులు లేకుండా వారి వద్ద ఆగిపోయిన బియ్యం వసూలు చేసేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు ధాన్యం తీసుకొని బియ్యం ఇవన్నీ మిల్లర్లకు తిరిగి కేటాయింపులు నిలిపివేస్తున్నట్లు అధికారులు తెలియజేశారు ఇప్పటికైనా సివిల్ సప్లై అధికారులు మరియు ఉన్నతాధికారులు సీఎంఆర్ బియ్యం బకాయిలు పెట్టాల్సిన రైస్ మిల్లులపై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రత్యేక ప్రణాళిక ఏర్పాటు చేసుకొని క్షేత్రస్థాయిలో వేగవంతంగా చర్యలు చేపట్టకపోయినట్లయితే మరింత నష్టం వాటిల్లే అవకాశం ఉంది సన్న బియ్యం నడిపించుకుంటున్న మిల్లర్లు కూడా రావలసిన ట్రాన్స్ పోర్ట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు


డీఎస్ఓ మోహన్ బాబు వివరణ..

సీఎంఆర్ బియ్యం బకాయిలు పడ్డ రైస్ మిల్లులకు నూతనంగా సీఏఆర్ ధాన్యం కేటాయింపులు జరపడం లేదు. వాటిని డిఫాల్టర్ లిస్టులో పెట్టి బకాయి పడ్డ సీఎంఆర్ బియ్యం వసూలుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. ఇప్పటివరకు ౦3 కోట్ల 75 లక్షల సీఎంఆర్ బకాయి బియ్యం వసూలు చేశామన్నారు.

మృతుని కుటుంబానికి బియ్యం పంపిణీ

- మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గాజుల తిరుమలరావు

నవతెలంగాణ-నూతనకల్



ఇటీవల మండల పరిధిలోని ఎడవెల్లి గ్రామానికి చెందిన గుండెబోయిన బిక్షమయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. గురువారం మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ సూచనమేరకు తుంగతుర్తి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్, గాజుల తిరుమల్‌రావు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ఒక క్వింటా బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బొడ్డు వెంకన్న మాజీ ఉపసర్పంచ్ బయ్య వీరయ్య గ్రామ శాఖ నాయకులు మాజీ గాజుల ఉపేందర్, బయ్య లింగయ్య పిట్టల జానయ్య, దుండిగల్లా వెంకన్న, గాజుల ఆంధ్రయ్య, కంది ప్రసాద్, యాదవ సంఘం అధ్యక్షులు బయ్య గంగయ్య, చెవుల భద్రయ్య, గాజుల అమృతయ్య గాజుల విజయ్ మల్లె బోయిన ప్రవీణ్, ఉప్పుల వెంకన్న , బయ్యా జాను జటంగి కృష్ణ , జటంగి శ్రీనివాస్, బయ్య ముత్తయ్య బయ్య మల్లయ్య, బయ్య గంగయ్య సంకి పాంచి, నెల్లుట్ల మల్లయ్య పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాద బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-కోదాడరూరల్

మే 25న కోదాడ పట్టణంలోని శ్రీరంగాపురం స్టేజివద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు దుర్మరణం చెందడం విషాదాన్ని మిగిల్చిన సంగతి తెలిసిందే... మృతుల కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ మండల పరిధిలోని చిమిర్యాల గ్రామానికి గురువారం ఆ పార్టీ మండల అధ్యక్షులు తూమాటి వరప్రసాద్ రెడ్డి తో పాటు పలువురు నాయకులు పరామర్శించారు. స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఆదేశాల మేరకు మృతుడు శ్రీకాంత్ భార్య నాగమణికి కొంతమేర ఆర్థిక సహాయం అందించారు. వారి వెంట ఎంపీపీ మల్లెల రాణి బ్రహ్మయ్య, జెడ్పిటిసి మందలపు కృష్ణకుమారి శేషు, వర్కింగ్ ప్రెసిడెంట్ రేవూరి వెంకటాచారి, ఇర్ల సీతారాంరెడ్డి, అమర్నాయిని వెంకటేశ్వరరావు, మండల ఉపాధ్యక్షుడు కొండా పూర్ణచంద్రరావు, కొత్త గురవయ్య వీర ప్రసాదు, పులి సులోచన రావు, పులి రాజారావు, కలకొండ బాలకృష్ణ పాల్గొన్నారు

పురుగుల మందు తాగి వ్యక్తి మృతి

నవతెలంగాణ-కోదాడరూరల్

పురుగులమందు తాగి ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని అనంతగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అనంతగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని తమ్మరబండ పాలెం గ్రామానికి చెందిన చింతకాయల వీరయ్య తండ్రి నర్సయ్య, వయస్సు 28 సంవత్సరాలు, కులీ పనిచేసుకుంటూ జీవనం సాగించేవాడు. ఇతను గత కొద్దిరోజుల నుండి ఏ పనికి వెళ్ళాక త్రాగుడుకు బానిసై జులాయిగా తిరుగుతువున్నాడు. ఈ క్రమములోనే తన జల్సాలకు డబ్బులు లేక పోవడము, ఇంట్లో వారు కూడా డబ్బులు ఇవ్వకపోవడముతో తన జీవితం పై విరక్తి చెంది తేదీ ఏప్రిల్ 27న సాయంత్రం 06.00 గంటల సమయములో తమ్మరబండపాలెం చెరువు వద్ద పురుగుల మందు త్రాగగా విషయం తన తల్లి అయిన చింతకాయల మహాలక్ష్మమ్మ భర్త నర్సయ్య తెలవగా కోదాడ ఆసుపత్రికి తరలించగా తదనంతరం సూర్యాపేట ఆసుపత్రికి తీసుకవెల్లగా చికిత్స పొందుతూ మే ఒకటవ తేదీన రాత్రి మృతి చెందినట్లు తెలిపారు. మృతుని తల్లి మహాల్క్ష్మమ్మ ఫిర్యాదు మేరకు అనంతగిరి ఎస్ఐ నవీన్ కుమార్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

జై భారత్ ఉద్యమ సంస్థ పోస్టర్ విడుదల

నవతెలంగాణ-ఆత్మకూరు ఎస్

ఎన్నికల్లో రాజకీయనాయకులు చూపే డబ్బు ఎరకు ఆశపడితే మరో ఐదేళ్ల పాటు మోసపోవడం ఖాయమని జై భారత్ జాతీయ ఉపాధ్యక్షులు ఖదిజ్ఞాసి గుండు వెంకన్న అన్నారు. గురువారం ఆత్మకూరు ఎస్ మండలం నెమ్మికల్ గ్రామంలో ఓటును అమ్ముకోవద్దంటూ జైభారత్ ఉద్యమ సంస్థ వేసిన కరపత్రాలు పంపిణీ చేసి పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గుండు వెంకన్న మాట్లాడారు. పార్టీలతో సంబంధం లేకుండా పోటీచేసే అభ్యర్థుల నైతికవర్తన, అర్హత, నిబద్ధత, సమర్థత మొదలైన వాటిని ఆలోచించి మాత్రమే అభ్యర్థిని ఎన్నుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జై భారత్ బీసీ పోరాట వేదిక సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి బోనగిరి లింగయ్య, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దండ వెంకటరెడ్డి, బెల్లంకొండ చక్రయ్య ,సతీష్ , రవి తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ బోల్తా పడి వ్యక్తి మృతి

నవతెలంగాణ-మద్దిరాల

ట్రాక్టర్ బోల్తా పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన గురువారం తెల్లవారు జామున పాలువాయి స్టేజి సమీపంలో చోటు చేసుకుంది. ఎస్సై మధు నాయుడు తెలిపిన వివరాల ప్రకారం.. తొర్రూరు మండలం చీకటాయపాలెం గ్రామానికి చెందిన కొండ సందీప్ తండ్రి కొమరయ్య,(24) ట్రాక్టర్ డ్రైవర్ గా పని చేస్తాడని బుధవారం రాత్రి వరి ధాన్యం తన ట్రాక్టర్ నెంబర్ TS26TA 3416 నందు తీసుకెళ్లి సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ లో దిగుమతి చేసి తిరిగి సూర్యాపేట నుండి తన ఊరికి వెళ్ళే క్రమంలో పోలుమళ్ల గ్రామ శివారుకు వెళ్లగా జాతీయ రహదారి 365 రోడ్డు మీద ఉదయం అందాజ నాలుగు గంటలకు తన ట్రాక్టర్ ను అతి వేగంగా అజాగ్రత్తగా నడిపి ఏలేటి మహిపాల్ రెడ్డి భూమి సమీపంలో ట్రాక్టర్ ను అదుపు చేయలేక రోడ్డు పక్కగా గల గుంటలో బోల్తా పడి అతని మీద ట్రాక్టర్ ఇంజన్ భాగం పడి తలకు బలమైన గాయం అయి అక్కడికక్కడే చనిపోయినాడని. మృతుని ఇద్దరు కుమారులు అతని బావ కొండ శిరీశ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

'మచ్చలేని మనిషిని పార్లమెంటుకు పంపుదాం'



నవతెలంగాణ-ఆలేరుటౌన్

మచ్చలేని మనిషి, భువనగిరి సీపీఐ(ఎం) పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్‌ని అత్యధిక మెజార్టీతో గెలిపించి పార్లమెంటుకు పంపిద్దామని, సిపిఐఎం పట్టణ కార్యదర్శి ఎంఏ ఇక్బాల్, సిఐటియు మండల నాయకులు మొరిగాడి రమేష్ అన్నారు. ఆలేరు పట్టణంలో గురువారం సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్ కి ఓట్లు వేసి గెలిపించాలని కోరుతూ పట్టణంలోని చింతల్ బస్తి, శివాలయం వీధిలో ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఘనగాని మల్లేష్ ,వడ్డేమాన్ బాలరాజు , బోడ హనుమంతు, బోనగిరి గణేష్, కూరెళ్ళ రవి ,మొరిగాడి అంజయ్య పాల్గొన్నారు.

ప్రజల బాధలు తెలిసినవారికి ఓటేయండి

- హమాలీ కార్మికసంఘం నాయకులు భూడిద భిక్షం



నవతెలంగాణ-రామన్నపేట

పేద వర్గాల నుండి వచ్చిన వారికి, మన కష్టాలు, బాధలు తెలిసినోడికి ఓటు వేసి గెలిపించాలని, పార్లమెంటుకు పంపించాలని హమాలి యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు ఓటర్లను కోరారు. గురువారం మండలంలోని హమాలీ కార్మికులను ఆయన కలుసుకొని సీపీఐ(ఎం) ఎంపీ అభ్యర్థి జహంగీర్ సుత్తి కొడలు నక్షత్రం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రచారం చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో హమాలీ కార్మికులు బందెల నర్సింహా, చెన్నబోయిన శ్రీను, బక్కబట్ల రవి, బందెల రామలింగం, బందెల సైదులు, చాగంటి వెంకన్న, వల్లమల్ల భాగ్యరాములు తదితరులు పాల్గొన్నారు.

వాడిపోతున్న కమలం



- బీజేపీకి మూడో స్థానమే
- బీఆర్ఎస్ నుండి బీజేపీకి వచ్చిన అభ్యర్థి కావడం
- అసెంబ్లీ ఎన్నికల్లో ఏడు నియోజకవర్గాల్లో నాలుగు శాతం లోపే ఓట్లు
- మొక్కుబడిగా బీజేపీ సీనియర్ నాయకుల ప్రచారం
- పట్టణ ప్రాంతాలకే పరిమితమైన ప్రచారం
- గతంలో ఏడు నియోజకవర్గాల్లో ఏనాడూ గెలవని బీజేపీ
- అనేక బూత్‌ల్లో నమ్మదగ్గ బీజేపీ ఏజెంట్లు లేని పరిస్థితి
- బీజేపీని ఓడించాలని సీపీఐ(ఎం) విస్తృత ప్రచారం
- కేవలం గీత కార్మికుల ఓట్ల పైనే ఆశ పెట్టుకోవడం
- బీజేపీకి ఓట్లు మళ్లకుండా బీఆర్ఎస్ జాగ్రత్తలు

నవతెలంగాణ-ఆలేరు

భువనగిరి పార్లమెంట్ స్థానంలో బీజేపీకి ఈ సారి ఎదురుగాలే వీయనుందని, తాజా పరిస్థితుల దృష్ట్యా బీజేపీ కమలం వాడిపోతున్నట్టుగా రాజకీయ ప్రముఖులు చర్చించుకుంటున్నారు. బీజేపీ భువనగిరి పార్లమెంట్ స్థానానికి బూర నర్సయ్య గౌడ్ పోటీలో ఉన్నారు. రెండు సంవత్సరాల క్రితమే బీఆర్ఎస్ నుండి బీజేపీలోకి చేరి టికెట్ తెచ్చుకోవడంతో.. అప్పటికే బీజేపీ భువనగిరి టికెట్ ఆశించిన సీనియర్ నాయకులు నిరాశలో ఉన్నారు. గత అసెంబ్లీలో ఏడు నియోజకవర్గాల్లో కేవలం ఒక శాతంలోపే ఓట్లు వచ్చాయి. అయినా బీజేపీ భువనగిరి స్థానం గెలుస్తుందని బీజేపీ అనుకూల మీడియా పెద్ద ఎత్తున కల్పిత ప్రచారాలు చేసిన క్షేత్రస్థాయిలో బీజేపీ ప్రచారమే తప్ప ప్రభావం చూపదని రాజకీయ విశ్లేషకుల అభిప్రాయపడుతున్నారు. ఒక శాతం ఓట్లతో అసెంబ్లీ ఎన్నికల్లో ఉన్న బీజేపీ మొదటి స్థానంలో ఉన్న కాంగ్రెస్ రెండో స్థానంలో ఉన్న బీఆర్ఎస్‌ను కాదని ఎలా గెలుస్తుందని రాజకీయ విశ్లేషకులు చర్చించుకుంటున్నారు. కేవలం పట్టణ ప్రాంతాల్లో మాత్రమే బీజేపీ ఉనికి ఉందని, గ్రామీణ ప్రాంతాలలో ఆ పార్టీకి కేడర్ లేదని తెలుస్తోంది. గ్రామాలలో కనీసం గుర్తు కూడా తెలియని పరిస్థితి ఉంది. కాంగ్రెస్ బీఆర్ఎస్ పార్టీలకు పార్లమెంటు పరిధిలోని 2,141 ఎన్నికల పోలింగ్ బూతులలో పటిష్టమైన యంత్రాంగం ఆ పార్టీలు కలిగి ఉన్నాయి. సీపీఐ(ఎం) గతంలో జనగామ ఇబ్రహీంపట్నం నకిరేకల్ తుంగతుర్తి నియోజకవర్గాల్లో గెలిచిన స్థానాలు. గతంలో నోముల నరసింహయ్యకు సీపీఐ(ఎం) తరపున పార్లమెంటు స్థానంలో పోటీలో నిలబెడితే మూడు లక్షలకు పైగా ఓట్లు వచ్చాయి. ప్రచారంలో అన్ని పార్టీల కంటే ముందే సీపీఐ(ఎం) ప్రచారం మొదలు పెట్టింది ఏడు నియోజకవర్గాల్లో 50శాతం ఇండ్లలోకి వెళ్లి అభ్యర్థి ప్రజలను ప్రత్యేకంగా కలిశారు. ఈ నేపథ్యంలో ఏడు నియోజకవర్గాల్లో బీజేపీకి కేవలం 70,000 ఓట్లు లోపే అసెంబ్లీ ఎన్నికల్లో వచ్చాయి. పార్లమెంటు పరిధిలో మొత్తం 18,08,585 ఓట్లు ఉన్నాయి.

9,69,436 ఓట్లు కాంగ్రెస్కు వచ్చాయి. 6,98,149 టీఆర్ఎస్ పార్టీకి వచ్చాయి. 2,71,287 ఓట్లు కాంగ్రెస్ పార్టీకి అధికంగా వచ్చాయి. భువనగిరి ఆలేరు తుంగతుర్తి నకిరేకల్ మునుగోడు ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ గెలుపొందగా జనగామలో బీఆర్ఎస్ గెలుపొందింది. భువనగిరి పార్లమెంట్ పరిధిలో వామపక్ష భావజాలం గల ప్రజానీకం ఎక్కువగా ఉండడం, ప్రశ్నించే మనస్తత్వం గల వారు ఉండడం, బూర నర్సయ్యకు ఎదురుగాలు వీస్తుంది. తన సామాజిక వర్గానికి చెందిన గీత కార్మికుల ఓట్లు మూడు లక్షల ఓట్లు ఉన్నాయని ఆ ఓట్లతో గెలుస్తానని చెబుతున్నప్పటికీ వాస్తవాలు పరిశీలించగా మరో విధంగా ఉన్నాయి. తీవ్ర ఎండల కాలం కావడంతోగా 82 శాతం వరకు పోలింగ్ అయ్యే అవకాశం మాత్రమే ఉంది అంటే కార్మికుల ఓట్లు రెండు లక్షల 45 వేల ఓట్లు మాత్రమే పోల్ అవుతాయి. అని అంచనా బూర నర్సయ్య గతంలో పార్లమెంట్ సభ్యునిగా ఉన్నప్పుడు గీత కార్మికులకు ఎలాంటి మేలు జరగలేదని గీత కార్మికులు ఎక్కువ శాతం అంటున్నారు. గీత కార్మికుల ఓట్లలో కాంగ్రెస్ బీఆర్ఎస్ సీపీఐ(ఎం) ఎంత లేదనుకున్న లక్ష ఇరవై ఐదు వేల ఓట్లు తెచ్చుకుంటాయి. కారణం ఆరు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ బలంగా ఉండడం, మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్‌తోపాటు బీఆర్ఎస్‌కు చెందిన వారు గీత కార్మిక వర్గానికి చెందిన వారు నాయకత్వ స్థానంలో ఉండడం. జనగామ అసెంబ్లీ స్థానంలో బీఆర్స్ గెలవడం, తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం (సీపీఐ(ఎం) అనుబంధ సంఘం) గీత కార్మికుల్లో పటిష్టంగా ఉంది. దీంతో ఓట్లు చిలే అవకాశం ఉంది. అంటే బీజేపీకి కేవలం గీత కార్మికుల్లో సుమారుగా అంచనా 1,20,000 వరకు వచ్చే అవకాశం మాత్రమే ఉంది. అదేవిధంగా గత అసెంబ్లీ ఎన్నికల్లో 70 వేల పడినవి కలుపుకొని మోడీని చూపి ఓటు అడుగు తున్నారు. మోడీ ప్రభావం లేనప్పటికీ పోలయ్యే ఓట్లలో ఐదు శాతం మోడీని చూసి వేసిన మరో అంటే 80,000 బీజేపీకి పడినప్పటికీ మొత్తం 2,70,000 ఓట్లు మాత్రమే వచ్చే అవకాశం ఉంది. కానీ కాంగ్రెస్‌కు బీజేపీ గట్టి పోటీ ఇవ్వడం క్షేత్ర స్థాయిలో పరిస్థితులు మాత్రం ఏ నియోజకవర్గాల్లో చూసినా కనబడడం లేదు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత వెనువెంటనే గ్రామపంచాయతీ సర్పంచులకు వార్డు మెంబర్లకు ఎంపీటీసీలకు జెడ్పిటిసిలకు మున్సిపల్ కౌన్సిలర్లకు పిఎసిఎస్ డైరెక్టర్లకు ఎన్నికలు జరగనున్నాయి. అందువల్ల బీఆర్ఎస్ నాయకులు తమ పరిధిలోని పోలింగ్ బూతులలో ఓట్లు బీజేపీకి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఎందుకంటే వారు తర్వాత ఎన్నికలలో బీఆర్ఎస్ తరపున పోటీలో ఉండడం కోసం బీజేపీకి బీఆర్ఎస్ ఓటు చీలితే తమకే ప్రమాదం అని భావిస్తున్నారు. బీజేపీ నాయకులు మాత్రం మొక్కుబడిగా ప్రచారం చేస్తున్నారు. బిజెపికి ఈసారి 370 సీట్లు పక్కా అని మోడీ ప్రచారం కారణంగా బీఆర్ఎస్ నుండి వచ్చిన బూర నర్సయ్య గెలవకున్నా దేశంలో మా పార్టీ వస్తుంది కదా అని భ్రమల్లో తేలిపోతున్నారు. 500 నుంచి 600 బూతుల్లో బీజేపీకి కూర్చునేందుకు నమ్మకమైన ఏజెంట్లు కూడా లేని పరిస్థితి ఉంది. గతంలో బూర నర్సయ్య గౌడ్ బీఆర్ఎస్ తరపున గెలిచినప్పుడు అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ బీజేపీతో సఖ్యతతో ఉండడం వల్ల బీజేపీని నిలదీసే పరిస్థితుల్లో పార్లమెంట్లో లేక పోయాడు. తెలంగాణ రాష్ట్ర విభజన హామీలు ప్రధాని మోడీ అమలు చేయలేదు. అంటూ పోటీలో ఉన్న సీపీఐ(ఎం) కాంగ్రెస్ పార్టీలు బయ్యారం ఉక్కు కర్మాగారం ఏమైందని గిరిజన యూనివర్సిటీ 10 ఏండ్లలో సాధించలేదని హైదరాబాదుకు వచ్చిన. మోడీ గుజరాత్‌కే ప్రధాని లాగా వ్యవహరిస్తున్నారని, కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో అవినీతి జరుగుతున్నా మోడీ ప్రభుత్వం బీఆర్ఎస్‌తో కుమ్మక్కై కాళేశ్వరం కట్టిన కాంట్రాక్టర్ బీజేపీకి ఎలక్ట్రోల్ బాండ్లను రూపేనా ముడుపులు కొనుగోలు చేసినందుకే పట్టించుకోలేదని. ఉత్తర భారతదేశంలో పేదరికం నిరక్షరాస్యత వల్ల మతం పేరుతో రాముని పేరుతో ఓట్లు అడుగుతూ.. దక్షిణాది రాష్ట్రాల్లో మాత్రం అభివృద్ధి పేరుతోనే అడగాల్సిన ఆవశ్యకత తప్పదని ప్రధాని మోడీ తెలంగాణ ప్రధాన పత్రికల్లో ఇస్తున్న ప్రకటనను బట్టి తెలుస్తుంది ఎందుకంటే దక్షిణాదిరాష్ట్రాలలో అక్షరాస్యత ఎక్కువ. పేద ప్రజలకు రోగం వస్తే లక్షలకు రూపాయలు వైద్యం ఖర్చులు పాఠశాలలో అధిక ఫీజులు 10 సంవత్సరాల్లో 70శాతం పెరిగిన నిత్యవసర సరుకుల ధరలు పెరిగిన పెట్రోల్ ధరలు. నోట్ల రద్దుతో అనేక చిన్న పరిశ్రమలు మూతపడి ప్రైవేటు ఉద్యోగాలు కూడా దొరకని పరిస్థితి పట్టణాల నుండినుండి చాలామంది గ్రామాలకు వచ్చి యువత వ్యవసాయం చేసుకుంటున్నది. కనులకు కనబడుతుంది. బూర నర్సయ్య అంటే వ్యక్తిగతంగా అభిమానం ఉన్నప్పటికీ బిజెపి పార్టీ టికెట్టు పై పోటీ చేయడం ప్రజలు ఇష్టపడడం లేదు ఈ ప్రతికూలమైన పరిస్థితుల్లో బీజేపీ మూడో స్థానం లోకి వెళ్లడం ఆయన అభిమానించే వారు జీర్ణించుకోలేకపోతున్నారు.



జహంగీర్‌ని గెలిపించి అభివృద్ధికి పాటుపడండి

- సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు బి. వెంకట్ పిలుపు

నవతెలంగాణ-భువనగిరి

జహంగీర్‌ని గెలిపించి అభివృద్ధికి పాటుపడాలని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు బి వెంకట్ పిలుపునిచ్చారు. గురువారం భువనగిరి పట్టణంలో సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి జహంగీర్‌ను గెలిపించాలని కోరుతూ వ్యాపార, వర్తకులను, ప్రజల్ని కలిసి ప్రచారం నిర్వహించారు. వ్యాపార వర్తకుల ప్రయోజనాలను దెబ్బతీసే విధంగా మోడీ వ్యవహరిస్తున్నారని తెలిపారు. కార్పొరేట్ వ్యవస్థ కోసం, వారి ప్రయోజనాలు మాత్రమే చూస్తున్నాడని విమర్శించారు. జీఎస్టీ ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలు పరిష్కరించాలని, ఈ కార్పొరేట్ మతోన్మాద కార్పొరేట్ మతోన్మాద బీజేపీనించాలని చిత్తుగా ఓడించాలని కోరారు. కష్టజీవుల ప్రయోజనాల కోసం నికరంగా పోరాడుతున్న సీపీఐ(ఎం) అభ్యర్థి అభ్యర్థి భారీ మెజార్టీతో భారీ మెజార్టీతో గెలిపించాలని కోట్లు వేసి గెలిపించాలని కోరారు. 18వ లోకసభ ఎన్నికలు ప్రజాస్వామ్యానికి లౌకిక, రాజ్యాంగానికి, సామాజిక న్యాయానికి, ఆర్థిక సర్వభౌమాత్వానికి కాపాడుకునే దానికి జరుగుతున్న ఎన్నికల్లో బీజేపీని మట్టి కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు భాస్కర్ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ జై వెంకటేశ్వర్లు ఆర్ వెంకట్రాములు, దాసరి పదు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, సీపీఐ పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, బందెల ఎల్లయ్య, నాగమణి, భాగ్య చింతల శివ, పాల్గొన్నారు.

35 ఏండ్లుగా ప్రజాసమస్యలపై పోరాటం

- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జి.శ్రీనివాస చారి

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం



35 ఏండ్లుగా ప్రజాసమస్యలపై పోరాటం చేస్తున్న సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండీ జహంగీర్‌ను గెలిపించాలని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జి.శ్రీనివాస చారి అన్నారు. .గురువారం మండలంలోని కొత్తగూడెం గ్రామంలో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో ఉపాది కూలీల పని ప్రదేశంలో ఆయన మాట్లాడారు. జహంగీర్ ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలను గుర్తించి ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకొచ్చి ప్రజా పోరాటాల ద్వారా పరిష్కరించడానికి పోరాడినట్లు వివరించారు. గత హామీలను అమలు చేయని బీజేపీ మరోసారి అవకాశం ఇవ్వండి అని ఓట్లు అడగడంలో అర్థం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు వామపక్ష ఎంపీలు పార్లమెంట్లో కొట్లాడి గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ కూలీలు పనులు దొరకక ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్తున్నారని ఉపాధి హామీ చట్టాన్ని తీసుకొచ్చినట్లు వివరించారు. ఉపాధి పొందుతున్న కూలీలందరూ కమ్యూనిస్టులకు ఓట్లు ఎయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం)మండల కార్యదర్శి వర్గ సభ్యులు చింతకాయల నరసింహ, కొత్తగూడెం శాఖ కార్యదర్శి చెరుకుపల్లి నరసింహ,కొమ్ము మల్లేశం, రొమ్ముల గాలయ్య, దోనూరు భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

'రిజర్వేషన్లు రద్దు చేయడమే బీజేపీ లక్ష్యం'

నవతెలంగాణ-భువనగిరిఅర్బన్



కేంద్రంలో బీజేపీ మూడోసారి అధికారంలోకి వస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల రిజర్వేషన్లు ఎత్తివేస్తుందని మాజీ మున్సిపల్ చైర్మెన్ ఆరోపించారు. గురువారం భువనగిరి పట్టణంలోని పలు వార్డులలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోరుతూ ఇంటింటి ప్రచార నిర్వహించి మాట్లాడారు. మహిళల సంక్షేమం కోసం పెద్దపీట వేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి సీఎం రేవంత్ రెడ్డికి దక్కుతుందన్నారు. ఐదు గ్యారెంటీ పథకాలు అమలు చేసి మిగిలిన అన్ని గ్యారెంటీలను హామీలను అమలు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నదనిన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చల్ల కిషోర్,బట్టు మహేందర్,కోళ్ల విశ్వనాధం,భూషపాక బిక్షపతి,పడిగల రమేష్,రావుల నర్సిహ్మ,చిల్వేర్ రమేష్ పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి



నవతెలంగాణ-చౌటుప్పల్

విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని నలంద డిగ్రీ కళాశాల చైర్మన్ బత్తుల శంకర్ అన్నారు. గురువారం పట్టణకేంద్రంలోని జయశ్రీ ఫంక్షన్‌హాల్‌లో నలంద డిగ్రీ కళాశాల విద్యార్థులు వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక నృత్యాలు పలువురిని అలరించాయి. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో బాగా చదివి తల్లిదండ్రులు, కళాశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పోలు విష్ణుకుమార్, డైరెక్టర్లు వాలుగొండ శ్రీనివాస్, చిలివేరు దుర్గయ్య, పానుగల్ల మల్లేశ్, కట్టెల లింగస్వామి, అధ్యాపకులు రాములు, శీనప్ప, లింగయ్య, నాగలక్ష్మీ, మహేశ్, మాధురి, చంద్రశేఖర్, శివప్రసాద్, కల్యాణి, శ్రీదేవి, విద్యార్థులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-గుండాల



భువనగిరి పార్లమెంటు సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండీ జహంగీర్‌ను గెలిపించాలని కోరుతూ గుండాలలో సీపీఐ(ఎం) ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి మద్దెపురం రాజు మాట్లాడారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలోని పదేండ్ల పాలనలో దేశంలో పెట్రోలు, డీజిల్, వంట గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలు, నిరుద్యోగం, ఆకలి, దరిద్రం, రైతుల ఆత్మహత్యలు, యస్సి, యస్టీ, బిసి మహిళలు మైనార్టీలపై దాడులు, దౌర్జన్యాలు అత్యాచారాలు పెరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు. నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలపై పోరాడుతున్న సీపీఐ(ఎం) పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండీ జహంగీర్ గెలుపు కోసం వామపక్ష, ప్రజాతంత్ర లౌకిక వాదులు కృషి చేయవలసిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పోతరబోయిన సత్యనారాయణ, ఎండీ ఖలీల్, బత్తిని భిక్షం, రేష్మ, సోమక్క పాల్గొన్నారు.

మత్స్యపారిశ్రామిక సంఘంపై డీఎఫ్ఓ నిర్లక్ష్యం



నవతెలంగాణ-భువనగిరి

వేములకొండ మత్స్య పారిశ్రామిక సంఘంపై జిల్లా మత్స్య శాఖ అధికారి రాజారామ్ నిర్లక్ష్యం వహిస్తూ ఎన్నికలు నిర్వహించడం లేదని గురువారం జిల్లా కార్యాలయంలో సంఘ సభ్యులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేములవాడ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సొసైటీలో హైకోర్టు ఆదేశాలు- 2019 ప్రకారం స్కిల్ టెస్ట్‌లో 33 మంది ఉత్తీర్ణులైయినట్లు తెలిపారు. డిఎఫ్ఓ ప్రొసీడింగ్ ఇచ్చారు. మత్స్యశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు 2022లో జనరల్ బాడీ తీర్మానం చేసి సభ్యులుగా సొసైటీలోకి తీసుకున్నారు. కోర్టు ఆదేశాలను అమలు చేయకుండా జిల్లా అధికారి రాజారాం నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. వేములకొండ పెద్ద చెరువులో దొంగల బెడద ఉన్నందున అన్ని అర్హతలు ఉన్న సభ్యులతో చేపలు పట్టించాలని డిమాండ్ చేశారు. వినతి అందజేసిన వారిలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు అంబాటి చిన్న సత్తయ్య, అంబాటి జగదీష్, యాదయ్య, గిరి, చాగంటి మత్స్యగిరి, భద్ర బోయిన నరసింహ, మాటూరి యాదయ్య సాదుల రామచందర్, సాదుల నరసింహ, బోల నరసింహ పాల్గొన్నారు.



సీపీఐ(ఎం) ప్రచారరథం ప్రారంభం

- జెండా ఊపి ప్రారంభించిన సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ

నవతెలంగాణ-భువనగిరి అర్బన్

భువనగిరి పార్లమెంట్ సీపీఐ(ఎం) పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్ గెలుపు కోరుతూ ప్రిన్స్ చౌరస్తా వద్ద ప్రచార రథాన్ని జెండా ఊపి ప్రారంభించమని తెలిపారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ 35ఏండ్లుగా ప్రజా ఉద్యమంలో పనిచేస్తున్న ఎండి జహంగీర్ చిన్నతనం నుండి ఉద్యమం చేసి ఉపాధి హామీ కూలీల కోసం, రైతుల కోసం, కార్మికుల కోసం, నిరుద్యోగ సమస్యలపై పోరాటం నిర్వహించారనిన్నారు. నిరంతరం ప్రజల కోసం పాటుపడే జహంగీర్ కు ఓట్లేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ కోమటిరెడ్డి చంద్రారెడ్డి పట్టణ నాయకులు బందెల ఎల్లయ్య వల్లస్ అంజయ్య, చింతల శివ, బోడభాగ్య, దండు గిరి, కొత్త లక్ష్మయ్య పాల్గొన్నారు.

పెట్టుబడిదారులకు అనుకూలంగా మోడీ విధానాలు

- సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు

నవతెలంగాణ-భువనగిరి

మోడీ ఆర్థిక విధానాలు పెట్టుబడిదారులకు అనుకూలంగా ఉన్నాయని సీపీఐ జిల్లా కార్యదర్శి గౌతమ్ శ్రీరాములు పేర్కొన్నారు. ఈనెల 4వ తేదీన ఆ పార్టీ జిల్లా కార్యకర్తల సమావేశం సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు నిర్వహించబడుతుందని తెలిపారు. గురువారం సిపిఐ జిల్లా కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. రేపు భువనగిరిలోని సాయి కన్వెన్షన్ హాల్లో సిపిఐ పార్లమెంటు స్థాయి కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈ సమావేశానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి శాసనసభ పక్ష నాయకులు కూనంనేని సాంబశివరావు మాజీ ఎమ్మెల్యే సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పల్లా వెంకటరెడ్డి,.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి భువనగిరి పార్లమెంట్ ఇన్చార్జి శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిలు. పాల్గొంటారని తెలిపారు.



'పది'లో బ్రిలియంట్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పట్టణంలోని బ్రిలియంట్ స్కూల్ విద్యార్థులు 10లో అత్యున్నతమైన ఫలితాలు సాధించారు. ప్రతి విద్యార్థిని గ్లోబల్ లీడర్‌గా ఎదగడమే తమ ఆశయమని పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణయ్య తెలిపారు. గురువారం ఆయన అభినందన సభలో మాట్లాడారు. మా పాఠశాలలో విద్యార్థులకు ఐఐటీ కోచింగ్ అబాకస్ తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు పాటలు సంస్కృతిక కార్యక్రమాలు, కరాటే ఎన్‌సీసీ లాంటివి విద్యార్థులకు మంచి శిక్షణ ఇస్తున్నామన్నారు. అన్ని రంగాల్లో విద్యార్థులను తీర్చి దిద్దుతున్న ఏకైక పాఠశాల బ్రిలియంట్ స్కూల్ అని బ్రిలియంట్ విద్యాసంస్థల డైరెక్టర్ రవీందర్ రావుల అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మాధవి, ముంతాజ్ బేగం, హమీద్,రాజు, శ్రీశైలం, అశోక్, జి ఆరిఫ్, మాధవి పాల్గొన్నారు.

సీపీఐ(ఎం)కు వ్యకాస సంపూర్ణ మద్దతు

- వ్యకాస రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రాములు

నవతెలంగాణ-భువనగిరి



భువనగిరి పార్లమెంటు బరిలో సీపీఐ(ఎం)కు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ తరపున సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామని, సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్‌ను గెలిపించాలని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట్రాములు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక సుందరయ్య భవన్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం భువనగిరి జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం)కు సంపూర్ణ మద్దతు ప్రకటించి ఆయన మాట్లాడారు. పదేండ్ల బీజేపీ పాలనలో పెద్ద ఎత్తున ధరలు పెరిగి ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆవేదన వెలిబుచ్చారు. మోడీ పాలనలో దేశవ్యాప్తంగా ప్రజలకు, మహిళలకు, దళితులకు, గిరిజనులకు రక్షణ కరువైందని పరిపాలన రంగాన్ని, రక్షణ రంగాన్ని, విద్యారంగాన్ని ఆర్ఎస్ఎస్ ముసుగులో కాషాయీకరణ చేయాలని కుట్రలు చేస్తున్నారన్నారు. ప్రభుత్వ రంగ పరిరక్షణ కోసం, భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్ట పరిరక్షణ కోసం పోరాడుతున్న వామపక్షాలను, లౌకికవాదులను ఆదరించాలని, భువనగిరిలో సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్‌ని గెలిపించాలని అన్ని వర్గాల ప్రజలను కోరారు. ఈ సదస్సుకు జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి అధ్యక్షత వహించగా జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ, రాష్ట్ర కమిటీ సభ్యులు రాచకొండ రాములమ్మ, జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పౌల్, పల్లెర్ల అంజయ్య, సల్లూరి కుమార్, జిల్లా సహాయ కార్యదర్శి గుంటోజు శ్రీనివాస్ చారి, జిల్లా కమిటీ సభ్యులు కొండాపురం యాదగిరి, వల్లంబట్ల శ్రీనివాసరావు, చింతకాయల నరసింహ, బొల్లెపల్లి కిషన్ , కందుకూరు నరసింహ, గుండు లక్ష్మీ, కళ్యాణి, స్వరూప, మల్లేష్, లాలయ్య పాల్గొన్నారు.

పేదల సమస్యలు తీరాలంటే జహంగీర్‌ని గెలిపించాలి



- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి

నవతెలంగాణ-మోత్కూర్

పేదల సమస్యలు తీరాలంటే, పేదల కష్టాలు తెలిసిన నాయకుడు, ప్రజల కోసం, ప్రజా సమస్యల కోసం, నిస్వార్థంగా, నిరంతరం పనిచేస్తున్న, ఎండీ జహంగీర్ ను గెలిపించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి ప్రజలను కోరారు. గురువారం మోత్కూర్ మండలంలోని, అనాజిపురం, బుజిలాపురం, దాచారం, పొడిచేడు, గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం, మతంపేర, దేవుళ్ళ పేరుతో ప్రజలను విభజించి పాలిస్తుందని, ప్రజలు ఇప్పటికైన మేల్కొని, ఈ దుర్మార్గమైన పాలనను,అంతం చెయ్యాలని లేని పక్షంలో, భారత రాజ్యంగాన్ని మార్చి, దాని స్థానంలో, మనువాదాన్ని తీయిసుకొచ్చే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ప్రజల కోసం, ప్రజా సమస్యల కోసం, నిరంతరం పనిచేస్తున్న సిపిఎం పార్టీ అభ్యర్థి ఎండీ జాహంగిర్ గారి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై, ప్రజలు ఓట్లు వేసి అధిక మెజార్టితో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, మండల కమిటీ సభ్యులు కందుకూరి నర్సయ్య, మాంద్ర చంద్రయ్య, వెంకన్న, పరుశరాములు పాల్గొన్నారు.

పోలింగ్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంత్ కే జెండగే

నవతెలంగాణ-భువనగిరి



పోలింగ్ సంబంధించిన ప్రతి ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంత్ కే జెండగే సెక్టార్ అధికారులకు సూచించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సెక్టోరియల్ అధికారుల రెండవ విడుత అవగాహన కార్యక్రమంలో పోలింగ్ కేంద్రాలలో వసతులు, పోలింగ్ ముందు రోజు, పోలింగ్ రోజు నిర్వహించే విధులను పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. భువనగిరి, ఆలేరు అసెంబ్లీ సెగ్మెంట్లకు సంబంధించి 72 రూట్లకు గాను 72 మందిని సెక్టార్ అధికారులుగా నియమించడం జరిగిందని, సెక్టార్ అధికారులకు మేజిస్ట్రీరియల్ పవర్స్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. పోలింగ్ సజావుగా జరుగాలంటే పోలింగ్ కేంద్రాలలో అన్ని వసతులు తప్పనిసరిగా కల్పించాలని, ప్రతి సెక్టోరియల్ అధికారి తమ పరిధిలోని ప్రతి పోలింగ్ కేంద్రంలో రాంప్, త్రాగు నీరు, విద్యుత్, ఫర్నిచర్, టాయిలెట్స్ తప్పనిసరిగా ఉండేలా చూడాలని, పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ కోసం సరైన విద్యుత్ సౌకర్యం ఉండేలా చూడాలని తెలిపారు. బ్యాలెట్ పేపర్ అకౌంట్ కోసం ఫామ్ 17-సి పోలింగ్ ఏజెంట్లకు ఇవ్వాలని, ఇవిఎం యంత్రాలపై అవగాహన, సీలింగ్ చేసే విధానంపై అవగాహన పొందాలని, డిస్ట్రిబ్యూషన్ సెంటర్లలో ఇచ్చే ఫారములు, కవర్స్, మెటీరియల్స్, మాక్ పోల్ సర్టిఫికెట్ ఇచ్చే విధానంపై, ఇవిఎం యంత్రాలలో క్లోజ్, రిజల్ట్, క్లియర్ వ్యవస్థలపై, పోల్ జరిగే సందర్భంలో కంట్రోల్ యూనిట్, వీవీప్యాట్, బ్యాలెట్ యూనిట్లలో ట్రబుల్ షుట్స్ పై అవగాహన పొందాలని, పోలింగుకు 90 నిమిషాల ముందు మాక్ పోల్ నిర్వహించాలని, నిర్ణీత సమయానికి పోలింగ్ ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని, ఓటింగు గోప్యత కాపాడాలని తెలిపారు. పోలింగ్ ముందు రోజు ఉదయం 7 గంటలకే డిస్ట్రిబ్యూషన్ సెంటర్ చేరుకోవాలని, స్టాట్యుటరీ, నాన్ స్టాట్యుటరీ మెటీరియల్ పొందాలని తెలిపారు. పోలింగ్ రోజున పిసైడింగ్ అధికారి నుండి పోలింగ్ వివరాలను సెక్టార్ ఆఫీసరే అప్లోడ్ చేయాలని, పోలింగ్ వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని సూచించారు. జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్స్ కే.నర్సిరెడ్డి, హరినాథ రెడ్డి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి కే.గంగాధర్, భువనగిరి అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ అమరేందర్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
శుక్రవారం | మే 03 . 2024 | www.navatelangana.com

దండు లింగమ్మకు ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి శ్రద్ధాంజలి



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం నార్కట్‌పల్లి మండల కార్యదర్శి దండు రవి తల్లి అయినా దండు లింగమ్మ భౌతికకాయానికి బుధవారం సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, వైస్ ఎంపీపీ కల్లూరి యాదగిరి గౌడ్‌తో కలిసి. మండల పరిధిలోని ఎల్లారెడ్డిగూడెం గ్రామంలో ఆమె స్వగృహంలో మృత దేహంపై పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో గాలి నరసింహ, కుక్కు శ్రవణ్, బోయపల్లి శ్రీనివాస్, పాల్గొన్నారు.

నియామక పత్రం అందజేసిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని సాయిగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడి నియామక పత్రాన్ని ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గురువారం ఆయన నివాసం వద్ద అందజేశారు. గ్రామశాఖ అధ్యక్షులుగా నల్లమాస రమేష్, ఉపాధ్యక్షులుగా గ్యార సురేష్, సెక్రటరీగా గజ్జెల శేఖర్, కోశాధికారీగా శ్రీరాంమోజు రమేష్, ప్రధాన కార్యదర్శిగా బొడ్డు మల్లేష్ సలహాదారులుగా గ్యార సంపత్, ముద్దేపాక నర్సయ్య శ్రీను, దంతూరి వెంకటేష్ ,ఆలేటి వెంకటేష్ నియమించబడ్డారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఉప అధ్యక్షులు నల్లమాసా కృష్ణ ,ఆలేరు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఊటుకూరి సురేష్, బీమాగాణి ప్రభు, గంగాధరి ఉపేందర్, బొడ్డు మల్లేష్, బయ్యా జ్ఞానేందర్, రామ మల్లేష్, ఎండీ జావీద్, ఎండీ మాక్బూల్, పిలుట్ల శేషాద్రి, బీమాగాని సాయిరాం, ముందేపాక రమేష్, ముందేపాక వరప్రసాద్, బీమాగాణి చంటి పాల్గొన్నారు.

ఎండ @ 46 డిగ్రీలు

- నల్లగొండ జిల్లాలోండ్ అలర్ట్ స్థాయిలో ఉష్ణోగ్రతలు
- ఏడు ప్రాంతాలకు 46 డిగ్రీలకు పైగా
- మరో 13 ప్రాంతాల్లో 45 డిగ్రీలకు పైగానే ఉష్ణోగ్రతలు



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

భానుడి ప్రతాపంతో జిల్లా భగ్గుమంటోంది. అత్యధిక ఉష్ణోగ్రతలతో ప్రజలు అల్లాడుతున్నారు. జిల్లాలో గురువారం రికార్డుస్థాయిలో ఉష్ణోగ్రత నమోదైంది. నల్లగొండ జిల్లాలోని అనుముల, నాంపల్లి, మాడుగులపల్లి, చందంపేట, కట్టంగూర్, పెద్దవుర, త్రిపురారం మండలాలలో 46 డిగ్రీలకు పైగా గరిష్ట ఉష్ణోగ్రత నమోదు కాగా మునుగోడు, దామరచర్ల, చండూరు, కనగల్, పెద్ద అడిశర్లపల్లి, కేతేపల్లి, గుర్రంపోడు, నకిరేకల్, అడవిదేవులపల్లి, దేవరకొండ,చిట్యాల, హాలియా, నిడమనూరు , మండలాలలో 45 డిగ్రీల మేర ఉష్ణోగ్రత నమోదు కావడం గమనార్హం. ఈ ప్రాంతాలన్నీ కూడా రెడ్ జోన్ తలపిస్తూనాయి. జిల్లా అంతటా 43 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రత నమోదు కావ డం తో జనం ఉక్కిరిబిక్కిరవుతున్నారు. ఈ నేపథ్యంలోవైద్యు నీపునులు పలు సూచనలు చేస్తున్నారు

నిప్పుల కొలిమిని తలపించేలా భానుడు తన ప్రతాపాన్ని చూపుతున్నాడు. ఉదయం 9గంటల నుంచే ఎండలు మండుతున్నాయి. ఈ క్రమంలో ప్రజలు బయటకు రావాలంటేనే భయపడుతు న్నారు. రెండు రోజులుగా ఎండల ప్రభావం మరింత పెరగగా, ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎండ, వడగాలులతో ప్రజలు ఇబ్బంది ఎదుర్కొంటున్నారు. మరో నెల పాటు ఎండల తీవ్రత ఇలాగే ఉంటుందని తెలుస్తుండడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. కాగా, అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదువుతున్నందున వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. జిల్లాలోని మరికొన్ని ప్రాంతాలు ఆరెంజ్ జోన్లో ఉన్నాయి. గత కొన్నేళ్లుగా పరిశీలిస్తే ఈ ఏడాది జిల్లాలో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రత నమోద వుతుందని తెలుస్తోంది. అన్ని ప్రాంతాల్లోనూ సూర్యుడు మండిపోతుండడంతో రోజువారీ కూలీలు, నిత్యం పనుల నిమిత్తం బయటకు వచ్చే వారు తట్టుకోలేకపోతున్నారు. కార్మికులు, కూర గాయల వ్యాపారులు, చిరు వ్యాపారులు వేడి నుంచి ఉపశమనం కోసం నానా పాట్లు పడుతున్నారు. అనే కమంది వడదెబ్బ బారిన పడుతున్నారు.

ఉష్ణోగ్రత వివరాలు...

వివిధ మండలాలలో నమోదైన గరిష్ట ఉష్ణోగ్రతలు ఈ విధంగా ఉన్నాయి. అనుముల, నాంపల్లి లో 46.6, కేతపల్లి,చందంపేట, మాడుగులపల్లి46.2, త్రిపురారం, మునుగోడు, పెద్దవూర, నల్లగొండలో 46 డిగ్రీలు, కట్టంగూరు లో 46 డిగ్రీలు, దామరచర్ల, చండూరు 45.9, వేములపల్లి 45.8, కనగల్ 45.7, నాంపల్లి 45.6, నకిరేకల్, పెద్ద అడిషర్లపల్లి, నిడమనూరులో 45.6, గుర్రంపోడు, చందంపేట 45.4, త్రిపురారం 45.3, అడవి దేవులపల్లి, చిట్యాల, దేవరకొండలో 45.1, నిడమనూరు, హాలియాలో 45 డిగ్రీల అత్యధిక ఉష్ణోగ్రత నమోదయింది.మిగతా ప్రాంతాలలో 44 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రత నమోదయింది.

పోలింగ్ సమయం గంట పాటు పొడగింపు

- కలెక్టర్ హరిచందన దాసరి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

నల్గొండ పార్లమెంటు పరిధిలోని అన్ని అసెంబ్లీ సెగ్మెంట్లలో పోలింగ్ సమయాన్ని గంట పాటు పొడిగిస్తూ ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ చేసినట్లు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి, నల్గొండ పార్లమెంటు నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందన గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి ఆదేశాలు జారీ చేయగా, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆమె పేర్కొన్నారు. లోక సభ ఎన్నికల పోలింగ్ ను ఈ నెల 13న ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించాల్సిందిగా గతంలో ఎన్నికల సంఘం ఆదేశించిందని, అయితే ఎండల తీవ్రత దృష్ట్యా పోలింగ్ సమయాన్ని మరో గంట పోడగించాల్సిందిగా రాజకీయ పార్టీలు కోరిన నేపథ్యంలో వారి విజ్ఞప్తి మేరకు కేంద్ర ఎన్నికల సంఘం నల్గొండ జిల్లాలోని పార్లమెంటు పరిధిలోని అన్ని అసెంబ్లీ సెగ్మెంట్లలో ఉదయం 7 నుండి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ నిర్వహించేందుకు అనుమతి ఇచ్చినట్లు తెలిపారు. అందువల్ల లోకసభ ఎన్నికలలో పోటీలో ఉన్న అభ్యర్థులు, రాజకీయ పార్టీలు, ముఖ్యంగా జిల్లా ఓటర్లు, ప్రజలు ఈ విషయాన్ని గమనించి మే 1 న ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహించే పోలింగ్ లో ఓటర్లందరూ పెద్ద ఎత్తున పాల్గొని ఓటింగ్ శాతాన్ని పెంచాలని కోరారు.

కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం



నవతెలంగాణ-మోటకొండూర్

మండలంలోని ఇక్కుర్తి గ్రామంలో గురువారం ప్రభుత్వ విప్ ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, భువనగిరి పార్లమెంట్ ఇంచార్జ్ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, డిసిసి అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి ఆదేశాల మేరకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీలను కలిసి వారి సమస్యలు తెలుసుకు న్నారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ కూలీలను గాని వారి సమస్యలను గాని పట్టించుకోవడం లేదు అందుకే ఈ సారి ఖచ్చితంగా కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యెల్లంల సంజీవరెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్‌యూఐ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, శ్రేణులు పాల్గొన్నారు.

బీజేపీని ఓడించి సీపీఐ(ఎం) అభ్యర్థిని గెలిపించండి



- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు కందాల ప్రమీల

నవతెలంగాణ-నకిరేకల్

పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడించి, సీపీఐ(ఎం) ఎంపీ అభ్యర్థి ఎండి.జహంగీర్‌ను గెలిపించాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు కందాల ప్రమీల ప్రజలకు కోరారు. భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి జహంగీర్ గెలిపించాలని కోరుతూ గురువారం ఆ పార్టీ ఆధ్వర్యంలో మండలంలోని చందుపట్ల గ్రామంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం పదేళ్ల పాలనలో పరిపాలన ప్రమాదకరంగా మారిందన్నారు. బిజెపి విధానపరంగా దేశ ఉనికికే ప్రమాదకరమన్నారు. ప్రజా మధ్య విద్వేషాలను ప్రేరేపించే ఫాసిస్టు సిద్ధాంతం ఉందన్నారు. ప్రజా సమస్యలను వదిలేశరని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల పక్షాన నిలిచేసీపీఐ(ఎం) తమ ఓట్లు వేసి జహంగీరును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి రాచకొండ వెంకట్ గౌడ్, శాఖ కార్యదర్శి షాబాద్ బిక్షం రెడ్డి, జిల్లా ఉపేందర్, కిష్టయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ కూలీలకు తగిన వసతులు కల్పించాలి

- స్టేట్ విజిలెన్స్ ఆఫీసర్ ఉష



నవతెలంగాణ-తుంగతుర్తి

ఉపాధిహామీ పనులు చేపట్టే చోట,ఉపాధి హామీ చట్టం ప్రకారం టెంట్లు వేసి, తాగునీటి వసతి కల్పించాలని, ప్రమాదాలు జరిగితే వెంటనే తగినంత వైద్యం అందించడానికి ఫస్టఎయిడ్ బాక్స్ అందుబాటులో ఉంచాలని స్టేట్ విజిలెన్స్ ఆఫీసర్ ఉష సూర్యాపేట జిల్లా అడిషనల్ పిడి శిరీష అన్నారు.గురువారం తుంగతుర్తి మండల పరిధిలోని కరివిరాల కొత్తగూడెం గ్రామంలో ఉపాధి హామీ పని ప్రదేశాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి పని ప్రదేశంలోని వసతులను పరిశీలించి మాట్లాడారు.ఈ మేరకు ఉపాధి హామీ పనులను పర్యవేక్షించకుండా నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. అన్ని గ్రామాల్లో కూలీల సంఖ్యను పెంచి,ఉపాధి పనులు నాణ్యతతో చేయించాలని కూలీ డబ్బులు పెండింగ్లో ఉంచకుండా సక్రమంగా చెల్లించాలన్నారు.ఎ సవికాలం దృష్ట్యా ఉదయం 6 గంటల నుండి 11 గంటల వరకు పనులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శేషు కుమార్,ఎం పి ఓ భీమ్ సింగ్ నాయక్,ఏపీవో కృష్ణయ్య,ఈసీ బిక్షం,పంచాయతీ కార్యదర్శులు వెంకన్న,రమేష్,టెక్నికల్ అసిస్టెంట్లు శ్రీను,సురేష్,ఫీల్డ్ అసిస్టెంట్ అరుణ,ఆశా కార్యకర్తలు ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

కార్మికులు సంఘటితంగా పోరాడాలి

- హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు రామ్మూర్తి



నవతెలంగాణ-మిర్యాలగూడ

కార్మికులు సంఘటితంగా ఉండి హక్కుల సాధన కోసం పోరాడాలని హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు) జిల్లా అధ్యక్షులు తిరుపతి రామ్మూర్తి కోరారు. మేడే ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని వెర్ హౌసింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న కార్మికుల హక్కులను కాలరాసేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కుట్రాలు పన్నుతున్నాయని ఆరోపించారు. ఎనిమిది గంటల పని విధానాన్ని రద్దుచేసి తిరిగి 12 గంటల పని విధానాన్ని అమలు చేసేందుకు మోడీ ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందన్నారు. కార్మికుల సంక్షేమం హక్కుల సాధన కోసం సంఘం ఏర్పడి ఐక్యంగా ఉండి బలమైన పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హమాలీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు బాణాల అంజన్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఏ ఆసరా లేని నిరుపేదలను ఆదుకోవడమే గాంధీజీ ఫౌండేషన్ ఆశయం

- గాంధీజీ ఫౌండేషన్ చైర్మెన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు



నవతెలంగాణ-చండూరు

ఏ ఆసరా లేని నిరుపేదలను ఆదుకోవడమే గాంధీజీ ఫౌండేషన్ ఆశయం అని గాంధీజీ ఫౌండేషన్ చైర్మెన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు అన్నారు. ఈ సంవత్సరం జనవరి నెల ఒకటో తేదీన ప్రారంభించిన గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ కార్యక్రమం గురువారం స్థానిక గాంధీజీ విద్యాసంస్థల లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవితంలో మనం పుట్టేటప్పుడు ఏమి తీసుకురాలేదని వెళ్లేటప్పుడు ఏమి తీసుకుపోమని, ఉన్నంతవరకు మా కుటుంబం పేదలకు సేవ చేస్తూనే ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దోటి వెంకటేష్ యాదవ్, కృష్ణారెడ్డి, గాంధీజీ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి కోడి అరుణ, భూతరాజు దశరథ, కారింగు రామ్మూర్తి, గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, భూతరాజు శ్రీకాంత్, బోడ యాదయ్య, బుషిపాక యాదగిరి, బోడ విజయ్, గోపి తదితరులు పాల్గొన్నారు.

గడపగడపకు కాంగ్రెస్ ప్రచారం



నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

మండలంలోని రామాజీపేట గురువారం, చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం గడపగడపకు ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో రామాజీపేట కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కుండే సిద్ధులు, ఉపాధ్యక్షుడు నరేష్, యూత్ అధ్యక్షుడు మొగిలిపాక కృష్ణస్వామి, గంగయ్య, అరే జహంగీర్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ శంకర్, కొక్కొండ యాదగిరి, బండ యాదగిరి, కోల యాదగిరి, తలుపునూరు వెంకటేష్, మొగిలి పాక నరసింహులు, కోల మణికంఠ, పుట్టల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

'స్వార్థపరులు మాత్రమే పార్టీ మారారు'

నవతెలంగాణ -కొండమల్లేపల్లి

స్వార్థపరుల నాయకులు మాత్రమే టిఆర్ఎస్ పార్టీని మారారు తప్ప నిజమైన నాయకులు కార్యకర్తలు ఏ ఒక్కరు కూడా బీఆర్ఎస్ పార్టీని వీడలేదని ఆ పార్టీ మండల అధ్యక్షులు రామావత్ దసురు నాయక్, మండల యూత్ అధ్యక్షులు ఆర్ తులసి రామ్ నాయక్ లు అన్నారు. గురువారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కొండమల్లేపల్లి వైస్ ఎంపీపీ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ ఖాళీ అయిందని అనడం అవాస్తవమన్నారు. రేపు జరగబోయేటటువంటి పార్లమెంట్ ఎన్నికల్లో నల్లగొండ జిల్లా బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి పదివేల ఓట్ల మెజార్టీతో గెలుపొందడం ఖాయమన్నారు. రాష్ట్రంలో 10 బీఆర్ఎస్ ఎంపీ సీట్లు గెలవడం ఖాయమని మళ్లీ తెలంగాణ రాష్ట్ర ప్రజలు కెసిఆర్ ప్రభుత్వం రావాలని కోరుతున్నారని అన్నారు.ఈ సమావేశంలో మాజీ సర్పంచ్లు గుండెబోయిన లింగం యాదవ్, రమావత్ శ్రీను నాయక్, మాజీ ఎంపీటీసీ నేనావత్ శంకర్ నాయక్, ఇస్లావత్ గోవింద నాయక్, పెద్దిశెట్టి సత్యనారాయణ , నరేందర్, వెంకటేష్ పాండు ,కార్యకర్తలు పాల్గొన్నారు.



ఉపాధి హామీ చట్టాన్ని సాధించిన పార్టీని గెలిపించండి

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం

నవతెలంగాణ-రామన్నపేట

గ్రామీణ ఉపాధి హామి పథకాన్ని పోరాడి సాధించిన సిపిఐ(ఎం) పార్టీకి వ్యవసాయ కూలీలు ఓటు వేసి ఉపాది హామీ పతకాన్ని కాపాడుకోవాలని సిపిఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం అన్నారు. మండలంలోని కక్కిరేణి గ్రామంలో గురువారం భువనగిరి పార్లమెంటు సిపిఐ(ఎం) అభ్యర్థి ఎం.డి జహాంగిర్ గెలుపు కోరుతూ ఉపాధి కూలీల వద్దకు వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఐ(ఎం) పార్టీ చొరవతో యుపిఎ ప్రభుత్వం హయాంలో ఉపాది హామి పతకాన్ని దేశవ్యాప్తంగా తీసుకువచ్చి వ్యవసాయ కూలీలకు జీవనోపాదిని కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) పార్టీ మండల కమిటి సభ్యులు కందుల హనుమంతు, వేముల సైదులు, శాఖ కార్యదర్శి కన్నెబోయిన యాదయ్య అప్పం సురేందర్, శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డాన్స్, కరాటే ఉచిత సమ్మర్ క్యాంపులు

దేవరకొండ:దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డ్యాన్స్, కరాటే ఉచిత సమ్మర్ క్యాంపులు నిర్వహించనున్నట్లు అధ్యక్షులు ఎన్విటి తెలిపారు. గురువారం దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ భవనంలో అధ్యక్షుడు ఎన్ వి టి, నెలవలపల్లి మాజీ సర్పంచి శ్రీనివాస్ రెడ్డి, లీగల్ అడ్వైజర్ ఉమా మహేశ్వర్, పీ జె శాంసన్ తో కలిసి డ్యాన్సు, కరాటే ఉచిత సమ్మర్ క్యాంపు లనుప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ కళాకారులకు ,క్రీడాకారులకు సమాజ సేవలో ముందుంటుందని అన్నారు. మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉండాలంటే క్రీడలు ఎంతో అవసరమని, ఆడపిల్లలకు ఆత్మ రక్షణ కోసం సెల్ఫ్ డిఫెన్స్ మార్షల్ ఆర్ట్స్ కరాటే నేర్చుకోవాల్సిన అవసరం ఎంతగానో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తాళ్ళ శ్రీధర్ గౌడ్, కోశాధికారి కృష్ణ కిషోర్, రాపోలు నిరంజన్, పంతుల నాయక్, తాళ్ల సురేష్, రాజ్ కుమార్ రెడ్డి, ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు భాస్కర్, వస్కుల కృష్ణయ్య, సలేశ్వర్ యాదవ్, రంజాన్ బేగ్, శేఖర్, శేఖర్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, త్రివేణి, కరాటే మాస్టర్ శ్రీను, డాన్స్ మాస్టర్ జగన్, హనుమంతు సాయి, క్రీడాకారులు, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

టీఎస్ ఎడ్‌సెట్ సెట్ దరఖాస్తుకు 6చివరి తేదీ

నార్కట్‌పల్లి : తెలంగాణ రాష్ట్ర ఎడ్‌సెట్ 2024 ను రెండవ సారి నిర్వహణ బాధ్యతలు మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం నిర్వర్తించనున్నట్లు ఎంజీయూ ఉపకులపతి ఆచార్య గోపాల్ రెడ్డి తెలిపారు. గురువారం స్థానిక విలేకరుల తో మాట్లాడుతూ ఎడ్ సెట్ 2024 నమోదు, ఆన్లైన్ దరఖాస్తు చివరి తేదీ మే 6గా నిర్ణయించినట్లు, చెప్పారు. రూ. 250 ఆలస్య రుసుముతో మే 13లోగా దరఖాస్తులు సమర్పించాలని కన్వీనర్ ఆచార్య టి మృణాళిని తెలిపారు. పూర్తి వివరాల కోసం https://edcet.tsche.ac.in సందర్శించాలని తెలిపారు. అభ్యర్థులు ఆన్లైన్ అప్లికేషన్లను సమర్పించాలని పేర్కొన్నారు.

ఎన్ఎస్‌యూఐ కీలక పాత్ర పోషించాలి



- ఎమ్మెల్సీ, ఎన్ఎస్యుఐ రాష్ట్ర అధ్యక్షులు బల్మూరి వెంకట్

నవతెలంగాణ-భువనగిరి

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో సాయి కన్వెన్షన్ హాల్‌లో ఎన్ఎస్‌యూఐ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మంగ ప్రవీణ్ అధ్యక్షతన ఎన్ఎస్యుఐ భువనగిరి పార్లమెంటు విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షులు బల్మురి వెంకట్, భువనగిరి పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న లు పాల్గొని మాట్లాడారు. పార్లమెంటు ఎన్నికల్లో ఎన్ఎస్యుఐ కార్యకర్తలు గ్రామస్థాయిలో కీలకంగా పనిచేసి అభ్యర్థి గెలుపుకై కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్, బాలలక్ష్మీ, ఎన్ఎస్యుఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు సుర చందన రెడ్డి, జనగామ జిల్లా అధ్యక్షులు చిలువేరు అభి గౌడ్, సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పాల్గొన్నారు.

ప్రజాసమస్యలపై పోరాడుతున్న అభ్యర్థిని గెలిపించండి



నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తున్న సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి జహంగీర్‌ని గెలిపించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శివర్గ సభ్యులు ప్రసాదం విష్ణు అన్నారు. పోచంపల్లి మండల పరిధిలోని పెద్దరావూల పల్లి ఇంద్రియాల రామలింగంపల్లి గౌస్ కొండ రేవనపల్లి ముక్తాపూర్ శివారెడ్డి గూడెం గ్రామాలలో ప్రచారం నిర్వహించి మాట్లాడారు. జహంగీర్‌ను గెలిపిస్తే భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో ఉన్న అన్ని గ్రామాలలో సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తాడని పార్లమెంటులో ప్రజా గొంతు వినిపిస్తాడని అన్నారు ప్రజల పైన నిరంతరం పోరాటం చేసే నాయకుడిని ఆదరించి సీపీఐ(ఎం) సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓట్లు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు పగిళ్ల లింగారెడ్డి మండల కార్యదర్శి వర్గ సభ్యులు కోట రామచంద్రారెడ్డి మంచాల మధు నాయకులు యాదగిరి కృష్ణ జగన్ సోమయ్య ముత్యాలు శివ సాయి ఉదయ్ నరేష్ పాల్గొన్నారు.

కంటికి రెప్పాలా కాపాడుకునే బాధ్యత నాదే

- బీఆర్ఎస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్



నవతెలంగాణ-బొమ్మలరామారం

ఏ పార్టీకి లేనంత బలగం బీఆర్ఎస్‌కు ఉందని, ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకునే బాధ్యత తనదని భువనగిరి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్ అన్నారు. బొమ్మలరామారం మండలంలోని నాగినేనిపల్లి, బొమ్మల రమారం, చీకటిమామిడి, మార్యాల ,గ్రామాల్లో గురువారం మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత అధ్యక్షతన ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో ఆయన మాట్లాడారు. హామీల అమలులో కాంగ్రెస్ విఫలమైందన్నారు. 13వ తేదీన జరిగే ఎన్నికల్లో కార్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో, జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సుదగాని హరిశంకర్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్,రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి, నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త గుజ్జ యుగేందర్ రావు, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పోలగాని వెంకటేష్ గౌడ్, ఎంపిపి చీమ్ముల సుధీర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ గుదె బాలనర్సింహ్మా, నాయకులు,కుశంగుల సత్యనారాయణ, మాజీ ఉప సర్పంచ్ జూపల్లి భరత్, బోనకుర మల్లేష్, కట్ట శ్రీకాంత్, బట్యారి బీరప్ప,రాజు యాదవ్, నాయకులు తదితరలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం



నవతెలంగాణ-అడవిదేవులపల్లి

మండల కేంద్రం లో గురువారంబీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నియెజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసి అధికారం లోకి వచ్చిందని విమర్శించారు, కాంగ్రెస్ పార్టీ అమలుకాని హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేసిందన్నారు. నాలుగు నెలలోనే ప్రజలకు ప్రభుత్వం పై వ్యతిరేకత పెరిగిందన్నారు. 'కొంతమంది నాయకులు వారి స్వార్థం కోసమే పార్టీ మారారన్నారు. కార్యకర్తలు ఎవరు అధైర్య పడొద్దు అని, నల్లగొండ జిల్లా పార్లమెంటు అభ్యర్థి కంచర్ల కృష్ణా రెడ్డి గెలుపు కోసం ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడాలన్నారు. అని, పార్టీ కోసం కష్టపడే వారికి తగిన ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కుర్ర సేవ్య నాయక్, ఎంపీపీ ధనవత్ బాలాజీ నాయక్, మండల ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీను నాయక్, కొ ఆప్షన్ బాబ్జాని, ఎంపిటిసి పేర్ల లింగయ్య, మాజీ సర్పంచ్ కొత్త మర్రెడ్డి, మెగావత్ చందు నాయక్, కుర్ర భీమా నాయక్, పకీర, రామ్ కోటి, తదితరులు పాల్గొన్నారు.

ఎర్రవరం పశు వైద్య కేంద్రం ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-కోదాడరూరల్

మండల పరిధిలోని ఎర్రవరం గ్రామంలో ఉన్న ప్రాథమిక పశు వైద్య కేంద్రాన్ని జిల్లా పశు వైద్యాధికారి ఏ కుమారస్వామి గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో పశుపోషణ , పశు యాజమాన్యంపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు.గ్రామాలలో ఉన్న నీటి తొట్టెలను వినియోగంలో ఉంచుకొని మూగజీవాల దాహార్తిని తీర్చేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.మండలంలో ఇటీవల నిర్వహించిన గాలికుంటు టీకాల కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసినందుకు పశువైద్య సిబ్బందిని అభినందించారు. రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి పశువులకు వైద్య సేవలు అందించాలని కోరారు. వేసవికాలంలో పచ్చిమేతను సాగు చేసుకుని పాడి పశువులకు అందించి అధిక పాల ఉత్పత్తి సాధించుకోవచ్చని సూచించారు.ఈ సందర్భంగా మండల పశు వైద్యాధికారి డాక్టర్ నాగేంద్రబాబు మాట్లాడుతూ మండలంలోని గ్రామాల్లో వేసవిలో పాడిపశువుల సంరక్షణ యాజమాన్యంపై రైతులకు అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. వారి వెంట పశువైద్య సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-వలిగొండ రూరల్



మండలంలోని వేములకొండలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో గురువారం భువనగిరి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి నీ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు ఏర్పుల వెంకటేశ%శీ%, ఎస్కే రసూల్ ,పులిపలుపుల రాములు, కట్ట సత్తయ్య, ఏనుగుల నరసింహ,మాడుగుల బిక్షపతి, ఇంజమూరు శ్రీను, కాడిగల రవి,ఇంజమూరి శివయ్య తదితరులు పాల్గొన్నారు.

జానారెడ్డి ని విమర్శించే స్థాయి జగదీష్ రెడ్డికి లేదు



- సూర్యాపేటలో ఎం అభివృద్ధి చేశారో చర్చకు రావాలి
- మాజీమంత్రి దామోదర్ రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

ఉమ్మడి జిల్లాలో అభివృద్ధికి మారుపేరైన మాజీమంత్రి జానారెడ్డిని విమర్శించే స్థాయి ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి కి లేదని మాజీమంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. గురువారం స్థానిక జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జానారెడ్డి చరిత్ర ముందు నీ స్థాయి ఏంటని జగదీష్ రెడ్డి పై ఆయన మండిపడ్డారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో జానారెడ్డి మంత్రిగా ఉండి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశారని తెలిపారు. మరి జగదీష్ రెడ్డి పది సంవత్సరాలు మంత్రి గా ఉండి ఆయన చేసిన అభివృద్ధి పై చర్చకు సిద్ధమా అని ఆయన సవాల్ విసిరారు. 10 ఏండ్ల కాలంలో గ్రామాలకు రోడ్లు కూడా వేయలేదని ధ్వజమెత్తారు.జిల్లా కు 440, 132, 14 33 కేవీ సబ్ స్టేషన్లు కాంగ్రెస్ తీసుకొస్తే తాను తెచ్చినట్లు జగదీశ్ రెడ్డి గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. డబ్బుల కోసం స్థానిక సద్దాల చెరువు ను సుందరికరణ పేరుతో చెరువు కెపాసిటీ తగ్గించారని విమర్శించారు.మిషన్ భగీరథ కు ముందు పాలేరు నుండి కృష్ణ జలాలను కాంగ్రెస్ తీసుకొచ్చిందని ఆయన గుర్తు చేశారు.పాత జాతీయ రహదారి వెడల్పు పేరుతో నష్ట పరిహారం ఇవ్వకుండా పేదల ఇండ్లను కూల్చేశారని ఆవేదన వ్యక్తంచేశారు.సూర్యాపేట ఏ వార్డులో అభివృద్ధి చేశారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.2014 లో జగదీశ్ రెడ్డి ఆస్తులు ఎన్ని ఇప్పుడు ఉన్న ఆస్తుల వివరాలు చెప్పాలన్నారు. పార్టీ ఆఫీసు లో తాను నిర్వహిస్తున్న ప్రజాదర్బార్ కు పలువురు బాధితులు వచ్చి తమ భూములను బీఆర్ఎస్ నాయకులు భూకబ్జాలకు పాల్పడ్డారని ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు.ప్రభుత్వ భూములు ఉన్న రియల్టర్ల దగ్గర జగదీశ్ రెడ్డి డబ్బులు తీసుకొని కలెక్టరేట్ ను నిర్మించారని విమర్శించారు. 58, 59 జీవో ద్వారా 126 వ సర్వే నెంబర్ లో జగదీష్ రెడ్డి తన 40 మంది అనుచరులకు, కోటీశ్వరులకు భూములను కట్టబెట్టాడని విమర్శించారు.కాంగ్రెస్ హయాంలో 10 వేల డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టించడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో ప్రతి జిల్లాలో మెడికల్ కాలేజ్, కలెక్టరేట్, ఎస్పీ ఆఫీస్ కావాలని అడిగింది కాంగ్రెస్ పార్టీనే అని గుర్తు చేశారు. ఒకే గ్రామం నుండి ప్రభుత్వ మెడికల్ ఆసుపత్రిలో 60 మందికి ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలు ఇచ్చి అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు.గత ప్రభుత్వ హయాంలో చేసిన అక్రమాలతో మున్సిపాలిటీ లో జనరల్ ఫండ్ లేని పరిస్థితి నేడు నెలకొందన్నారు.బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు పోలీస్ వ్యవస్థ సొంత ఇంటి వ్యవస్థగా వాడుకున్నారని విమర్శించారు.కాంగ్రెస్ పార్టీ త్యాగాల పునాదుల పై నుండి వచ్చిందన్నారు. ఎంపీ ఎన్నికల అనంతరం ప్రతి డిపార్ట్మెంట్ పై సమీక్ష చేసి అవినీతి, అక్రమాలు చేసిన వారిపై చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.10 ఏండ్లలో తాను ఏనాడు వ్యక్తిగత విమర్శలు చేయలేదని కానీ జగదీష్ రెడ్డి స్థాయికి మించి జానారెడ్డిని విమర్శించడంతో తాను స్పందించాల్సి వచ్చిందని దుయ్యబట్టారు. కేసీఆర్ పక్కన జగదీశ్ రెడ్డి స్థానం ఎంతో అందరికి తెలుసునని సూర్యాపేట లో జరిగిన అవినీతి పై కమిటీ వేసి నిజాలను బట్టబయలు చేస్తామన్నారు. అభివృద్ధి లెక్కలు తీసుకొని వస్తే చర్చ కు సిద్ధమా అని ఆయన జగదీష్ రెడ్డి కి సవాల్ విసిరారు.పార్లమెంట్ ఎన్నికలలో రఘువీరారెడ్డికి 40 వేల మెజారిటీ వస్తుందని తెలిపారు.ఈ సమావేశంలో ఏఐసీసీ సభ్యులు సరోత్తమ్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు అంజాద్ అలీ,అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వరరావు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కిక్కిరెని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం పాలనపట్ల ప్రజల తీవ్ర వ్యతిరేకత

- అమలు కానీ హామీలు ఇచ్చి మోసం
- ఉమ్మడి జిల్లాలో రెండు ఎంపీ స్థానాలు బీఆర్ఎస్ కైవసం
- విలేకరుల సమావేశంలో ఎంపీ బడుగుల, మాజీ ఎమ్మెల్యే భాస్కరరావు



నవతెలంగాణ-మిర్యాలగూడ

నాలుగు నెలల కాంగ్రెస్ పాలనలో ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత మొదలైందని, అమలు కాని హామీలచి ప్రజలను మోసం చేశారని రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు ఆరోపించారు. గురువారం స్థానిక బీఆర్ఎస్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో కేవలం ఉచిత బస్సు మాత్రమే అమలు అవుతుందని మిగిలిన ఇచ్చిన హామీలు ఒకటి కూడా అమలు కావడం లేదని చెప్పారు. కేవలం మాటలతో కాలం గడిపే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత మొదలైందని చెప్పారు ఎన్నికల ముందు రూ. 2 లక్షల రుణమాఫీ, కళ్యాణలక్ష్మి పథకం కింద రూ. 1లక్షతో పాటు తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చారని అది ఇప్పటికి అమలుకు నోచుకోలేదన్నారు. కేసీఆర్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష సాధింపు చేస్తుందని విమర్శించారు నాలుగు నెలల పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదని అందుకే ప్రజలు తిరిగి కేసీఆర్ పాలన కోరుకుంటున్నారని చెప్పారు. ప్రభుత్వం రాగానే రాష్ట్రంలో కరువు ఏర్పడిందని సాగు, తాగునీరు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, కనీసం కరెంట్ సరఫరా సక్రమంగా అందించ లేకపోతుందన్నారు. పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో కేసీఆర్‌కు ప్రజలు బ్రహ్మారథం పడుతున్నారని, దానిని చూసి ఓర్వలేకనే రేవంత్ రెడ్డి కేసీఆర్ ప్రచారాన్ని 48 గంటల పాటు నిషేధించేలా చేశారన్నారు. కేసీఆర్ పై వ్యక్తిగత విమర్శలు, అసభ్య పద జలంతో దూషించిన ఎలక్షన్ కమిషన్ చర్యలు ఎందుకు తీసుకోవడం లేదో చెప్పాలని ప్రశ్నించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ 12 నుంచి 14 ఎంపీ స్థానాలు గెలుచుకుంటుందని చెప్పారు. ఈనెల 5 నుంచి ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్ధులను అత్యధిక మెజారితో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, మాజీ మార్కెట్ చైర్మెన్ చిట్టిబాబు నాయక్, దుర్గంపూడి నారాయణరెడ్డి, కుందూరు వీర కోటిరెడ్డి, హాతిరాం నాయక్, బాలాజీ నాయక్, రవి నాయక్, ఎడవెల్లి శ్రీనివాసరెడ్డి, మట్టపల్లి సైదయ్య యాదవ్, చౌగాని బిక్షం రవీంద్ర నాయక్, పిసికే ప్రసాద్, ప్రకాష్ నాయక్, ఎండి కరీం తదితరులు పాల్గొన్నారు.

ప్రజల కోసం పోరాడే జహంగీర్‌ను గెలిపించండి

నవతెలంగాణ-చౌటుప్పల్



నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పోరాడుతున్న సీపీఐ(ఎం) అభ్యర్థి ఎమ్‌డి.జహంగీర్‌ను గెలిపించాలని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎమ్‌డి.పాషా, నందిపాటి మనోహర్ తెలిపారు. గురువారం పట్టణకేంద్రంలోని 16,17,20 వార్డుల్లో వారు ముమ్మరంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ పార్లమెంట్ పరిధిలో అనేక ప్రజా సమస్యలు పరిష్కారం కాకుండా నేటికీ ప్రజలను ఇబ్బందులు పెడుతున్నాయని, ఆ సమస్యల పరిష్కారం కోసం నికరంగా నిలబడి పోరాడుతున్న జహంగీర్‌కు ఓటు వేసి ఎన్నికల్లో భువనగిరి ఎంపీగా గెలిపించాలని పిలుపునిచ్చారు. మూసీ పరివాహక ప్రాంతంలో కాలుష్య సమస్యతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, మూసీ జల కాలుష్యాన్ని అరికట్టాలని, మూసీ పరివాహక ప్రాంతంలో గోదావరి జలాలు అందించాలని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా ఉద్యమాలు నిర్వహించిన చరిత్ర జహంగీర్‌కు ఉందన్నారు. ప్రజల కోసం పోరాడే జహంగీర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆకుల ధర్మయ్య, ఎమ్‌డి.ఖయ్యూమ్, ప్రభాకర్, నర్సింహా, కళాకారులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్ ను గెలిపిస్తే ... విద్య ,వైద్యం ఉచితంగా అందిస్తాం

- పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున



నవతెలంగాణ-మర్రిగూడ

పార్లమెంటు ఎన్నికల్లో సిపిఐఎం అభ్యర్థి మహమ్మద్ జహంగీర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే ప్రజలకు ఉచితంగా విద్య- వైద్యం అందిస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున అన్నారు. గురువారం మండలంలోని తమ్మడపల్లి,తిరుగండ్లపల్లి గ్రామాలలో ఇంటింటికి ప్రచారం మరియు ఉపాధి కూలీలతో వద్ద ప్రచారం నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు.సిపిఎం పోరాట ఫలితంగానే ఉపాధి హామీ చట్టం వచ్చిందని ఇయినప్పటికీ రోజు కూలి వంద మాత్రమే ఇస్తున్నారని అన్నారు.సిపిఎం అభ్యర్థులు గెలిపించినట్లయితే ఉపాధి హామీ రోజు కూలి 600 రూపాయలతోపాటు, 210 దినాలు గ్యారెంటీ చేయడానికి కృషి చేస్తామని తెలిపారు.ఉపాధి కూలీలకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తామని అన్నారు.రోజుకు ఒక పార్టీ మారే నాయకులను నమ్మొద్దని దేశాన్ని విచ్చినం చేయడానికి రాజ్యాంగాన్ని తొలగించడానికి కుట్రలు చేసేవాళ్లను ఓడించాలని పిలుపునిచ్చారు.మే 13న జరిగే పోలింగ్ రోజు ప్రజలు విజ్ఞతతో ఆలోచించి మహమ్మద్ జహంగీర్ గారి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపైన అత్యధిక ఓట్లు వేసి మెజారిటీతో గెలిపించవలసిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్యసహాయ కార్యదర్శి నీలకంఠం రాములు, మండల కమిటీ సభ్యులు కొట్టం యాదయ్య, వెంకటయ్య అంజయ్య చారి,దామెర లక్ష్మి ఆయిలు కృష్ణయ్య ప్రతాపరెడ్డి, అమృత, యాదమ్మ, ముత్యాలు,పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్ రెడ్డి గెలుపు ఖాయం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు

నవతెలంగాణ-మోతే

సీపీఐ(ఎం),బలపరిచినకాంగ్రెస్ అభ్యర్థిరఘువీర్ రెడ్డి అధిక మెజార్టీతో గెలుపు ఖాయమని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు అన్నారు. గురువారం మోతే మండల కేంద్రంలో నల్లగొండ పార్లమెంటు అభ్యర్థి రఘువీర్ రెడ్డి ని గెలిపించాలని కోరుతూ ఎన్నికల ప్రచార బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభలో మాజీ మంత్రి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కె జానారెడ్డి, వారి నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మాత్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కో దా డ



శాసన సభ్యురాలు ఉత్తమ్ పద్మావతి, మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చంద్రావు, నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి రఘువీర్‌రెడ్డి పాల్గొన్న ఈ సభలో ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలు మతోన్మాద బిజెపిని పిలుపునిచ్చారు. గతంలోజరిగిన అనేక ఎన్నికల్లోకాంగ్రెస్, సిపిఎం పార్టీ పొత్తులో భాగంగా అనేక విజయాలు మోతే మండలంలో సాధించామని గుర్తు చేశారు. ఈ ఎన్నికల్లో మోతే మండలం నుండి 20వేల మెజార్టీని తీసుకురావడం ఖాయమన్నారు. ఓట్లు అడిగే నైతిక అర్హత బిఆర్ఎస్ పార్టీకి లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సభలో ఎంపీపీ ఆశ, జడ్పిటిసి పందిళ్లపల్లి పుల్లారావు మండల కాంగ్రెస్ నాయకులు, సిపిఎం మండల కార్యదర్శి ములుకూరి గోపాల్ రెడ్డి, సిపిఎం మండల నాయకులు గుంట గాని ఏసు, కిన్నెర పోతయ్య బూడిద లింగయ్య, వ్యవసాయ కార్మిక సంఘంనాయకురాలు జంపాల స్వరాజ్యం , సోమ గాని మల్లయ్య, నాగం మల్లయ్య, దోసపాటి శ్రీను, వెలుగు మధు చేగువేరా, కృష్ణ నాయక్, పొడపంగి ఈదయ్య, ఎర్ర పోయిన మల్సూర్, బోడపట్ల హుస్సేన్, రేపాలవెంకన్న, అందం వెంకటమ్మ, ఎడమ పద్మ, దోసపాటి పెద్ద శీను, దోస పాటీ వెంకన్న , జిల్లపల్లి నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE I ADDL. DISTRICT JUDGE: RANGA REEDDY DITRICT: AT L.B.NAGAR

MVOP.No.461 OF 2022

Between:

Gaddam Vijaya Kumari And Others ..... Petitioners

AND

Boddupalli Bikshamaiah And Others ...Respondents

NOTICE

TO,
2.Budigapaka Lingaiah, S/o. Mallaiah, Aged about: 39 yrs, Occ:Driver, R/o.H.No.4-091/3, D M Kunta, Chinthalakunta, Chinna Adiserlapalle, Nalgonda-508243. ....Respondent No.2

Please take notice that, the above said case filed against you and others for compensation for damages under the Motor Vehicle accident, before the Hon'ble I Addl. District judge court in MVOP.No. 461 of 2022. And the Hon'ble court was pleased to direct the petitioner for serve the notice by way of publication. As per the order of the Hon'ble court Petitioner is herby directed to appear in person before. The said case is coming for your appearance **on 07-06-2024.**

Hence you are hereby informed to appear before the above said court **on 07-06-2024 at 10.30 A.M.,** in person or through your counsel, failing which the matter will be decided in your absence according to law.

(By order of the Court)
M/s.RAPOLU BHASKAR, Advocate
H.No.16-2-740/7 & 7/1, Road No.1, Kalyan Nagar, Gaddi annaram, Dilsukhnagar, Hyd-60.Ph: 8985160363

డాక్యుమెంట్ పోయినది

సురిగల కలమ్మ భర్త: దశరథ గ్రామం: మోత్కూర్ మున్సిపాలిటీ నాకు సంబంధించిన ల్యాండ్ ఒరిజినల్ డాక్యుమెంట్ 699 ఆఫ్ 2008 గలది ఎమ్మార్వో ఆఫీస్‌కి పోయి వస్తున్న క్రమంలో పోయినది. దొరికినవారు సెల్:9948498433 కు తెలియజేయగలరు.

చామలని గెలిపించేందుకు కృషిచేయాలి

- ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ప్రధాన సమాచార కమిషనర్ డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-చౌటుప్పల్



భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేస్తున్న చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ప్రధాన సమాచార కమిషనర్ డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు తెలిపారు. గురువారం పట్టణకేంద్రంలోని షాదీఖానా ఫంక్షన్‌హాల్‌లో సమాచార హక్కు వికాస సాధన సమితి జిల్లా అధ్యక్షులు ఎమ్‌డి.ఖర్షిద్‌పాషా అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సుపరిపాలన అందిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలోని 17 పార్లమెంట్ స్థానాలు గెలిపించేలా క్షేత్రస్థాయిలో విద్యావంతులు, మేధావి వర్గం పనిచేయాలన్నారు. కాంగ్రెస్‌పార్టీ తీసుకువచ్చిన ఐదు జాతీయ గ్యారంటీ పథకాల్లో పేద మహిళలు, రైతులు, యువకులు, శ్రామికులు, విభిన్న కులాలకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, సమాచార హక్కు వికాస సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు యర్రమాద కృష్ణారెడ్డి, ఎమ్‌ఎ.కరీమ్, న్యాయవాది ముజీబ్, గుంతకండ్ల ముకుందరెడ్డి, యర్రమాద హేమలత, సామ రామారావు, మోహన్‌రావు, రాంగోపాల్‌రెడ్డి, వెంకటయ్య పాల్గొన్నారు.

Format C-1

(For Candidate to Publish in Newspapers,TV)

DECLARATION ABOUT CRIMINAL CASES

(As per the judgement dated 25th September,2018,of Hon'ble Supreme Court in WIP (Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors. VS. Union of India & Anr.)

Name and address of Candidate : **CHAMALA KIRAN KUMAR REDDY S/o.Chamala Vasudeva Reddy, Address:H.No.5-40,Balishettigudem, Parvulagudem,Shaligouraram Village & Mandal, Nagonda District. Telangana.**

Name of the Political Party : **INDIAN NATIONAL CONGRESS PARTY**

Name of Election : **General Election House of People (Lok Saba)-2024**

Name of the Constituency : **Bhuvanagiri Parliamentary Constituency**

I, **CHAMALA KIRAN KUMAR REDDY ,** a candidate for the above-mentioned election, declare for public inform ation the following details about my criminal antecedents:

(A) Pending Criminal Cases

S.L No.	FIR No. with Name and address of Police Station Concerned	Case No. with Name of the Court	Sanction(s) of Concerned Acts/Codes Involved (give No. of the Section,e.g. Section---of IPC etc.	Brief description of offence	Whether charges have been framed (mentioned YES or NO)	If Answer against (c) above is YES, then give the date on which charges were framed	Whether any Appeal/ Application for revision has been filed against the proceedings (mentioned YES or NO)
1	48/2022 in Shaligoura ram Police Station	CC 258/ 2022 JFCM, Nakrekal	U/s.143,341,506 R/w 149 IPC & Sec 8(b) National Highway Act-1956	Being Participa ted in Dharna on National Highway	NO	NOT APPLICABLE	NO
2	217/2023 Begum Bazar Police Station	CC 229/ 2023 Criminal Court, Nampally	U/s 171 (c) R/w 171 (F),153,505 (1) (b) (c) IPC 21/ 76 CP Act,Sec 52 r/w 177 M.V. Act	Being Participa ted in Political Dharna at Gandhi Bhavan	NO	NOT APPLICABLE	NO
3	207/2024 Adibhatla Police Station	Ibrahim patnam Court	U/s.447,427,506 r/w 34 IPC and 156 (3) Cr. PC	A Court referred case, filed by a third party of tress pass in a property dispute of 200 Sq.yds	NO	NOT APPLICABLE	NO

(6) Cases of Conviction:
(i) I declare that i have not been convicted for any criminal offence. (Tick this alternative, if the candidate has not been convicted and write NOT APPLICABLE against alternative (ii) below : NOT APPLICABLE

OR

(ii) I have been convicted for the offences mentioned below : NOT APPLICABLE
(If the candidate has been convicted, then tick this alternative and score off alternative (i) above,and give details in the Table below)

S.No.	Case No.	Name of the Court	Sanction(s) of Acts/Codes Involved (give no. of the Section,e.g. Section...of IPC etc.
1	NOT APPLICABLE	NOT APPLICABLE	NOT APPLICABLE
2	NOT APPLICABLE	NOT APPLICABLE	NOT APPLICABLE
3	NOT APPLICABLE	NOT APPLICABLE	NOT APPLICABLE

Sd/- CHAMALA KIRAN KUMAR REDDY

మరోసారి కలిసికట్టుగా పనిచేద్దాం

- కాంగ్రెస్ మండల అధ్యక్షులు తూమాటి వరప్రసాద్ రెడ్డి

నవతెలంగాణ-కోదాడరూరల్

అసెంబ్లీ ఎన్నికల్లో కలిసికట్టుగా పనిచేసి ఎలాగైతే ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపించుకున్నామో అదేవిధంగా మరోసారి కలిసికట్టుగా పనిచేసే నల్గొండ పార్లమెంట్ అభ్యర్థి రఘువీర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలి అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తూమాటి వరప్రసాద్ రెడ్డి కార్యకర్తలకు నాయకులకు పిలుపునిచ్చారు. గురువారం మండల పరిధిలోని అల్వాల్‌పురం, ద్వారకుంట, చిమిర్యాల, మంగళ్ తండా గ్రామాలలో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఆయా గ్రామాలలో ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మందలపు కృష్ణకుమారి, ఎంపీపీ మల్లెల రాణి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఈర్ల సీతారాంరెడ్డి, అమర్ నాయిని వెంకటేశ్వర్‌రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ రేవూరి వెంకటాచారి, మండల ఉపాధ్యక్షులు కొండా పూర్ణ, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు పులి సులోచన రావు, గ్రామశాఖ అధ్యక్షులు కొత్త గురవయ్య, వెంకటనారాయణ, వెంకటేశ్వర్లు, వీరు నాయక్, వీర ప్రసాద్, కలకొండ బాలకృష్ణ, గద్దల వెంకటేశ్వర్లు, పాలకి సురేష్,శనగల సత్యనారాయణ, ఉదర సైదులు ,మద్దెల వెంకటేశ్వర్లు, భూతం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నేడు కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘువీర్ రెడ్డి పర్యటన

నవతెలంగాణ-చిలుకూరు

నేడు చిలుకూరు మండల కేంద్రంలో జరిగే నల్లగొండ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరి రఘువీర్ రెడ్డి రోడ్ షో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చిలుకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కిత వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రఘువీర్ రెడ్డి గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ సిపిఐ సిపిఎం పార్టీల కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు మండలంలోని 17 గ్రామాల నుండి కార్యకర్తలు బైక్ ర్యాలీతో స్వాగతం పలకాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు బొలిశెట్టి నాగేంద్రబాబు బజ్జూరు వెంకటరెడ్డి హనుమంతరావు వట్టికూటి నాగయ్య బండ్ల కోటయ్య దడవల్లి పుల్లారావు రాయబారం వెంకటేశ్వర్లు కొండా ప్రభాకర్

తప్పు చేశామనే భావన ప్రజల్లో ఉంది

- బీఆర్ఎస్ మండల అధ్యక్షులు దొంగరి యుగంధర్

నవతెలంగాణ-పెన్‌పహాడ్

కేసీఆర్‌ను వదులుకొని తప్పు చేశామనే భావనలో ప్రజల్లోఉందని ప్రస్తుత ఎన్నికల్లో నల్లగొండ ఎంపీ స్థానాన్ని కంచర్ల కృష్ణారెడ్డి భారీ మెజార్టీతో గెలవబోతున్నారని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు దొంగరి యుగంధర్ అన్నారు. మండల పరిధిలోని పొట్లపహాడ్, అన్నారం బ్రిడ్జి గ్రామాల్లో గురువారం ఎంపీపీ నెమ్మది భిక్షం ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ నాతాల జానకిరాంరెడ్డి, మాజీ సర్పంచ్ రామినేని పుష్పావతి కృష్ణయ్య, ఎంపిటిసి మేకపోతుల సైదమ్మ సీతారాములు, తూముల ఇంద్రసేనారావు, మురళి, మనోహర్, కొండా జానకిరాములు, మామిడి నాగయ్య, పొదిల నాగార్జున, గుగ్గిళ్ళ సోమయ్య, పుట్ట శ్రవణ్ కుమార్, గ్రామశాఖ అధ్యక్షులు హిమాకర్ రెడ్డి, గంగారపు సైదులు, మల్లికార్జున్, గంగారపు శ్రీను, సతీష్, సోషల్ మీడియా రవియాదవ్, మాజీ సర్పంచులు మీసాల రమణదేవయ్య, లచ్చయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు మీసాల లింగయ్య, ముదిగొండ వీరస్వామి, మేకల అంతయ్య, రవి, పృథ్వి, భిక్షం, గంగారపు శ్రీను, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న ఆస్పత్రులు సీజ్

- జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కోటచలం

నవతెలంగాణ-కోదాడరూరల్

అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న హాస్పటల్స్‌ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కోటచలం ఆధ్వర్యంలో సీజ్ చేశారు. గురువారం పట్టణంలో పలు ప్రైవేట్ ఆస్పత్రుల్లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కోటచలం ఆధ్వర్యంలోని అధికారుల బృందం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అనుమతులు తీసుకొని ఆస్పత్రులు నిర్వహించుకోవాలని, అనుమతులు లేని ఆసుపత్రులను సీజ్ చేస్తామని హెచ్చరించారు. అనంతరం పట్టణంలోని ఆస్పత్రి రికార్డులు పరిశీలించి పూర్తిస్థాయి అర్హత పత్రాలు సమర్పించేంత వరకు ఆసుపత్రిని మూసి వేయనున్నట్లు తెలియజేశారు. వైద్యులు తమ అర్హతలను, రిజిస్ట్రేషన్ నెంబర్లను విధిగా ప్రదర్శించాలని, తప్పుడు ధ్రువ పత్రాలు, అర్హత పత్రాలు సమర్పిస్తే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శ్రీ హృదయ ఆసుపత్రిని, లక్ష్మీ ఆసుపత్రిని సీజ్ చేశారు. ఎప్పటికప్పుడు వ్యాధులను నిర్ధారించి ప్రభుత్వ వెబ్సైట్లో ఆన్లైన్ చేయాలని, దీనికి సంబంధించి ఇటీవల శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. తనిఖీలు నిర్వహించిన అధికారుల బృందంలో డాక్టర్ నిరంజన్, డాక్టర్ వెంకటరమణ, డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, అంజయ్య ఉన్నారు.

పదవులను అవసరాలకోసం వాడుకునే పార్టీ కాంగ్రెస్

- ప్రజల మధ్య చిచ్చు పెట్టే పార్టీ బీజేపీ
- రాబోయే సంకీర్ణ ప్రభుత్వంలో బీఆర్ఎస్ దే కీలకపాత్ర
- మాజీమంత్రి జగదీష్ రెడ్డి



నవతెలంగాణ-సూర్యాపేట

ప్రజా అవసరాలను పక్కన పెట్టి,పదవులను సొంత అవసరాలకోసం వాడుకునే పార్టీ కాంగ్రెస్ అయితే,ప్రజల మధ్య చిచ్చు పెట్టే పార్టీ బీజేపీ అని మాజీ మంత్రి ,సూర్యాపేట శాసన సభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి పేర్కొన్నారు. లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా నల్లగొండ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణా రెడ్డికి మద్దతుగా గురువారం పట్టణం లోని 20 వార్డ్ లో ఆయన ఇంటి ఇంటికి ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చిన్న కరువుకే నీళ్ళివ్వలేని చేతగాని ప్రభుత్వం కాంగ్రెస్ అని మండి పడ్డారు.కృష్ణా,గోదావరి జలాల విషయంలో జరుగుతున్న అన్యాయం, మోడీ-రేవంత్ కుమ్మక్కు వ్యవహారం, తెలంగాణ సమాజానికి అర్థమైందన్నారు.కేసీఆర్ ఉండటమనేది చారిత్రక అవసరం అని పేర్కొన్నారు. వారి అవసరాన్ని గుర్తించి తెలంగాణ ప్రజలు బిఆర్ఎస్ శ్రేణులకు బ్రహ్మ రథం పడుతున్నారని తెలిపారు. రాబోయే సంకీర్ణ ప్రభుత్వంలో బిఆర్ఎస్ దే కీలకపాత్రగా ఉండబోతుందన్నారు. కాంగ్రెస్ , బిజెపి లకు ఓటు వేయడమంటే మనల్ని మనమే మోసం చేసుకోవడమే అని అన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా రెండు స్థానాల్లో బి.ఆర్.యస్ గెలుపు ఖాయం అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్, మున్సిపల్ చైర్మన్ అన్నపూర్ణ,వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, మాజీ కౌన్సిలర్ లవకుశ,మతకల చలపతిరావు, షకీల్ తదితరులు పాల్గొన్నారు.

వడదెబ్బ పట్ల అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కోట చలం



నవతెలంగాణ-కోదాడరూరల్

వడదెబ్బ పట్ల ప్రమత్తంగా ఉండాలి అని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కోటచలం అన్నారు. గురువారం పట్టణంలోని ప్రభుత్వాసుపత్రిని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కోట చలం ఆకస్మికంగా పరిశీలించారు. అనంతరం ఆసుపత్రిలో జరుగుతున్న వివిధ జాతీయ కార్యక్రమాలపై ఆరోగ్య సిబ్బందితో వైద్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరూ వడదెబ్బ గురించి ప్రజలను అప్రమత్తం చేయాలని అన్నారు. వడదెబ్బ లక్షణాలు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. వడదెబ్బ లక్షణాలు ముఖ్యంగా చెమట పట్టకపోవడం, వణుకు పుట్టడం లాంటివి ఉంటాయని, వేసవికాలంలో నీరు, పళ్ళ రసాలు, కొబ్బరినీళ్ళు, మజ్జిగ ద్రవపదార్థాలుఎక్కువగా తీసుకోవాలి అని కోరారు. ఫిట్స్ లేదా ఆకస్మికంగా అపస్మారక స్థితి వచ్చినవారికి ప్రథమ చికిత్స వెంటనే చేయాలని, దగ్గర్లోని ఆసుపత్రికి తీసుకెళ్లాలని సూచించారు. వడదెబ్బ తగిలిన వ్యక్తిని త్వరగా నీడగల ప్రదేశానికి చేర్చాలని, చల్లని నీటిలో ముంచిన తడిగుడ్డతో శరీరం తుడవాలని, శరీర ఉష్ణోగ్రత సాధారణ స్థాయికి వచ్చే వరకు చేస్తుండాలని, ఫ్యాను గాలి చల్లని గాలి తగిలేలా ఉంచాలని, ఉప్పు కలిపిన మజ్జిగ లేదా చిటికెడు ఉప్పు కలిగిన గ్లూకోజు ద్రావణం లేదా ఓరల్ రీ హైడ్రేషన్ ద్రావణము (ఓ.ఆర్.ఎస్.) త్రాగించవచ్చని, వడదెబ్బ తగిలి అపస్మారక స్థితిలో ఉన్న రోగికి నీరు త్రాగించకూడదని తెలిపారు. ప్రభుత్వాసుపత్రిలో కాన్పుల సంఖ్య పెంచాలని, సాధారణ కాన్పుల కొరకు ప్రత్యేక శిక్షణ తీసుకున్న సిబ్బంది పూర్తిస్థాయిలో సాధారణ ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బిపి షుగర్ వ్యాధిగ్రస్తుల రికార్డులు ఎప్పటికప్పుడు ఆన్లైన్లో అప్డేట్ చేయాలని కోరారు. అన్ని జాతీయ కార్యక్రమాలకు సంబంధించిన రికార్డులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ నిరంజన్, ప్రోగ్రాం అధికారులు వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ పెండెం వెంకటరమణ , జిల్లా ఆసంక్రమిత వ్యాధుల నివారణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, మాత శిశు సంరక్షణ అధికారి డాక్టర్ జయ , సంక్రమిత వ్యాధుల అధికారి డాక్టర్ నజియా , ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ దశరథ నాయక్ , డెమో అంజయ్య, కిరణ్, సతీష్ పాల్గొన్నారు.

దాసరి సేవా రత్న అవార్డును అందుకున్న చల్లా బ్రదర్స్

నవతెలంగాణ-సూర్యాపేట

సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన చల్లా కన్స్ట్రక్షన్స్ అధినేతలు చల్లా లక్ష్మీకాంత్, చల్లా లక్ష్మీప్రసాద్ సోదరులు దాసరి సేవా రత్న అవార్డును అందుకున్నారు. బుధవారం రాత్రి బంజారాహిల్స్ ప్రసాద్ ల్యాబ్ లో జరిగిన సమావేశంలో వారు అవార్డును అందుకున్నారు. జిల్లా కేంద్రంతో పాటు పరిసర ప్రాంతాల్లో గత కొన్నేళ్లుగా వారు వివిధ సామాజిక కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొని అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. వారి సేవలను గుర్తించిన తెలుగు ఫిల్మ్ చాంబర్, తెలుగు చలనచిత్ర నిర్మాతల మండలి, తెలుగు దర్శకుల మండలి,మా అసోసియేషన్ తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మా మాజీ అధ్యక్షులు జయభేరి ప్రొడక్షన్ అధినేత మురళీమోహన్, డైరెక్టర్ల సంఘం అధ్యక్షులు తమ్మారెడ్డి భరద్వాజ, ప్రముఖ హీరో లు సుమన్, జెడి చక్రవర్తి, దర్శకులు రేలంగి నరసింహారావు, ముత్యాల సుబ్బయ్య, హీరోయిన్ కవిత, దవల సత్యం, మాదాల రవి, ప్రముఖ డబ్బింగ్ ఆర్టిస్ట్ సాయికుమార్ల చేతుల మీదుగా వారు అవార్డును స్వీకరించారు. జిల్లా కేంద్రంకు చెందిన చల్లా బ్రదర్స్ కు దాసరి ఫిలిఫేర్ అవార్డు రావడం పట్ల జిల్లా ప్రజలు, పట్టణ ప్రముఖులు, మేధావులు అభినందిస్తూ వారికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా చల్లా బ్రదర్స్ మాట్లాడుతూ దాసరి సేవా రత్న అవార్డ్ తమలో మరింత బాధ్యత పెంచిందని పేర్కొన్నారు. సేవ కార్యక్రమాలు నిరంతర ప్రక్రియ అని వీటిని కొనసాగిస్తామని చెప్పారు. తమ సేవలను గుర్తించి అవార్డ్ ఇచ్చిన పెద్దలకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

సమూహ సదస్సుపై దాడి చేసిన మతోన్మాదులను శిక్షించాలి

నవతెలంగాణ-నల్లగొండటౌన్

సమూహ సదస్సుపై దాడి చేసిన మతోన్మాదులను శిక్షించాలని డిమాండ్ చేస్తూ గురువారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవనం ముందు పౌర ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ప్లే కార్డులతో నిరసన వ్యక్తం చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ... సమూహ అనేది ఈ దేశంలో లౌకిక, ప్రజాస్వామిక విలువలను నిలబెట్టడానికి కవులు, రచయితల సంఘం అని పేర్కొన్నారు. ఇది ఏ రాజకీయ పార్టీకి కూడా అనుబంధంగా పనిచేయట్లేదని, మత రాజకీయాలు దేశంలో ప్రజల మధ్య చిచ్చు పెట్టి శాంతి, సామరస్యాలను దెబ్బతీస్తాయని ఇందువల్ల దేశంలో అభివృద్ధి నిలిచిపోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీఎఫ్ నల్గొండ జిల్లా కన్వీనర్ సుధాకర్ రెడ్డి, సమూహ సంస్థ రాష్ట్ర బాధ్యులు కె. ప్రభాకర్, డీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకులు, పిడిఎస్యు రాష్ట్ర బాధ్యులు ఇందూరు సాగర్, డివైఎఫ్ఐ బాధ్యులు మహేష్, ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు రాములు, టీజేస్ జిల్లా అధ్యక్షులు పన్నాల గోపాల్ రెడ్డి, వీరా నాయక్, సమూహ జిల్లా బాధ్యులు అంబేద్కర్, ఏడుకొండలు, జగతి, వెంకటేశ్వర్లు, రఫీక్, సాగర్ల సత్తయ్య, ఊదర వెంకన్న, సతీష్ చారి,చిటిపోలు ప్రకాశ్, మానవ వికాస వేదిక, తదితరులు పాల్గొన్నారు.


క్యామా మల్లేష్‌ను గెలిపించండి

నవతెలంగాణ-మోత్కూర్

భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి క్యామా మల్లేష్, కారుగుర్తుకు ఓటు వేసి అత్యధిక ఓట్లతో గెలిపించాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కొన్నబోయిన రమేష్ కోరారు. ఈ సందర్భంగామోత్కూర్ మండలంలోని సదర్శాపురం, పాటిమట్ల గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పొన్నె బోయిన రమేష్ మదర్ డైరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మీ నరసింహ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ కొణతం యాకూబ్ రెడ్డి,పట్టణ పార్టీ అధ్యక్షులు జంగా శ్రీను,మండల ప్రధాన కార్యదర్శి గిరి గాని శీను మాజీ మండల రైతుబంధు సమితి అధ్యక్షులు కొండ సొమ్ములు, గ్రామ శాఖ అధ్యక్షులు దొండ నరసయ్య మాజీ సర్పంచ వద్దే కవిత శ్రీనివాస్, నాయకులు గజ్జి మల్లేష్, దబ్బేటి శైలజ పానుగుల విష్ణుమూర్తి, మల్లం అనిత, కట్ట ఇంద్ర జ్యోతి,మెట్టు జానమ్మయాదిరెడ్డి, పరేపాటి భిక్షం, వెంకన్న, పాటిమట్ల మాజీ సర్పంచ్ దొండెబోయిన మల్లేష్, గ్రామ శాఖ అధ్యక్షులు బండి రాజు,దశరత బూడిద నరసయ్య, బండ సంజీవరెడ్డి దశరత గోవర్ధన్ కోటిలింగం తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పోరాటాల వారధిని ఆశీర్వదించండి

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బుర్రు అనిల్ కుమార్



నవతెలంగాణ-అడ్డ గూడూరు

ప్రజా పోరాటాల వారధి, సీపీఐ(ఎం) భువనగిరి ఎంపీ అభ్యర్థి ఎండీ జహంగీర్‌ను ఈ ఎన్నికల్లో ఆశీర్వదించాలని సీపీఐ (ఎం) మండల కార్యదర్శి బుర్రు అనిల్ కుమార్ కోరారు. గురువారం మండల కేంద్రంలో డి.రేపాక గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. అనంతరం ఉపాధిహామీ పని కూలీలతో మాట్లాడారు. నిరంతరం ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటాలు చేస్తు నిరంతరం ప్రజలతో మమేకమై ప్రజల కోసం పోరాటం చేస్తున్న నాయకులను ఎన్నుకోవాలని కోరారు. ప్రజా సమస్యలపై పోరాటాలు చేసే నాయకులు పార్లమెంట్‌లో ఉంటే ప్రజా సమస్యల గురించి మాట్లాడతారన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు చిత్తలూరి మల్లయ్య, శ్రీను, గురువయ్య పాల్గొన్నారు.

'పది' ఫలితాలు ఆందోళన కల్గిస్తున్నాయి

- బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా నాయకులు కొడారి వెంకటేష్

నవతెలంగాణ-భువనగిరి

తెలంగాణ వ్యాప్తంగా ఇటీవల విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో యాదాద్రి భువనగిరి జిల్లా, 25వ స్థానానికి పరిమితం కావడం చాలా ఆందోళన కలిగించే అంశమని బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా నాయకులు కొడారి వెంకటేష్ అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ వ్యాప్తంగా వెలువడిన పదవ తరగతి ఫలితాల్లో ఉమ్మడి నల్లగొండ జిల్లా లోని సూర్యాపేట 06 వ స్థానంలో, నల్లగొండ 09 వ స్థానంలో ఉండగా, యాదాద్రి భువనగిరి జిల్లా 25 వ స్థానంలో ఉండడం తల్లిదండ్రులను, బాలల హక్కుల సంఘం నాయకులను బాధించే అంశమని ఆయన అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా లో మొత్తం 9,108 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాయగా 8,237 మంది విజయం సాధించారని, 871మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించలేకపోయారని ఆయన అన్నారు. కేవలం 39 ప్రభుత్వ పాఠశాలల్లో మాత్రమే వంద శాతం ఉత్తీర్ణత రావడం చాలా విచారకరమని ఆయన అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు విద్యను సక్రమంగా అందించని కారణంగానే యాదాద్రి భువనగిరి జిల్లా, రాష్ట్ర స్థాయిలో విద్యలో వెనుకబడి పోయిందని, భవిష్యత్తులో ఇలాంటి ఫలితాలు రాకుండా చర్యలు తీసుకోవాలని, జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ ఫలితాలు రావడానికి కృషి చేయాలని ఆయన కోరారు.

ప్రమాదవశాత్తు మామిడి చెట్లు దగ్ధం

నవతెలంగాణ-వలిగొండరూరల్

మండలంలోని అరూర్ మధిర గ్రామమైన అప్పారెడ్డిపల్లెకు చెందిన తుమ్మల రవీందర్ రెడ్డికి చెందిన మామిడి చెట్లు పక్క రైతు పొలానికి నిప్పంటించడంతో మంటలు వ్యాపించి మామిడి చెట్లకు అంటుకొని సుమారుగా 150 మామిడి చెట్లు దగ్ధం అయ్యాయి. వాటి విలువ సుమారు 1 లక్షా 50 వేలు ఉంటుందని,10 వేల రూపాయల విలువ గల ప్లాస్టిక్ పైపులు దగ్ధం అయ్యాయని, వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో వెంటనే వచ్చి మంటలు ఆర్పారు. ఈ కార్యక్రమంలో ఫైర్ సిబ్బంది అశోక్ రెడ్డి , శ్రీనివాస్, నాగరాజు, సంజీవ తదితరులు పాల్గొన్నారు.

గీత కార్మికున్ని ఓటు అభ్యర్థించిన చామల



నవతెలంగాణ-వలిగొండ రూరల్

ప్రచారంలో భాగంగా చిట్యాల -భువనగిరి ప్రధాన రహదారిపై వెళ్తున్న క్రమంలో భువనగిరి కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి నాగారం వద్ద తన వాహనాన్ని ఆపి గ్రామానికి చెందిన కల్లుగీత కార్మికుడు హనుమంతును రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయవలసిందిగా అభ్యర్థించాడు. గతంలో ఎంపీగా గెలిచిన బూర నర్సయ్య గౌడ్ గౌడ సామాజిక వర్గానికి చేసిందేమీ లేదన్నారు. 10 ఏళ్లు పరిపాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం గౌడ సామాజిక వర్గాన్ని ఏనాడు పట్టించుకోలేదన్నారు. రాబోయే ఎన్నికలలో తనను గెలిపిస్తే కల్లుగీత కార్పొరేషన్ కు నిధుల మంజూరుకు కృషి చేస్తానని అన్నారు. యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తానని అన్నారు.

కాంగ్రెస్‌తోనే సకల జనుల క్షేమం

- కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్

నవతెలంగాణ-రామన్నపేట

సకల జనుల క్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, చేతి గుర్తుకు ఓటు వేసి శ్యామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించాలని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్ కోరారు. గురువారం పట్టణ కాంగ్రెస్ పార్టీ మండల కేంద్రంలోని 5,6,7 వార్డులలో విస్తృత ప్రచారం నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ శిరీష పృథ్వీరాజ్, ఎంపీటీసీ సభ్యులు మొహమ్మద్ రెహాన్, సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి నరసింహ, మహమ్మద్ నాసర్, సాల్వేర్ లింగం, మొహమ్మద్ అక్రం, కేశవదాను వెంకటేశం, అముదా లక్ష్మణ్, మహమ్మద్ బషీర్ దౌల, మొహమ్మద్ మహబూబ్ అలీ, కోట సుధాకర్, లవణం సాయికుమార్, మహమ్మద్ రిజ్వాన్, బట్టే సంతోష్ కుమార్, ఎండి జానీ, బొడ్డు శంకరయ్య, గురుకు శివ, మేడి శంకరయ్య, కొత్తపల్లి అబ్రహం కుమార్, కొమ్ము శేఖర్, గొలుసుల ప్రసాద్, లెంకల ప్రవీణ్, మొహమ్మద్ కరీం, మొహమ్మద్ అజార్, భైరబోయిన శోభ, మీర్జా ఖదీర్ బేగ్, గోదాసు శీను, కేశవ దాస్ ఉదయ్, మోటే మహేష్, మోటే క్రాంతి, మేడి ధ్రువ, కక్కిరేణి రవీందర్ పాల్గొన్నారు.

పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికలు నిర్వహించాలి

- మనోజ్ కుమార్ మాణిక్ రావు సూర్యవంశీ

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా లేకుండా పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ను సజావుగా నిర్వహించాలని కేంద్ర ఎన్నికల సంఘం జిల్లా సాధారణ పరిశీలకులు మనోజ్ కుమార్ మాణిక్ రావు సూర్యవంశీ అన్నారు. గురువారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో పిఒ,పిఓలకు ఇస్తున్న రెండో విడత శిక్షణ తరగతులను ఆకస్మికంగా తనిఖీ చేసి వారితో ముఖాముఖి మాట్లాడారు. టెండర్ ఓటు, చాలెంజ్ ఓట్లు, పోలింగ్ కేంద్రంలోకి అనుమతించబడే వారు, పోలింగ్ రోజున ఈవీఎం ప్రారంభించే సమయం, 13 న నిర్వహిస్తున్న పోలింగ్ సమయాన్ని ఎన్నికల సంఘం పెంచిన విషయం,తదితర అన్ని వివరాలను అడుగగా, శిక్షణకు హాజరైన పిఒ,ఏపిఓలు సమాధానాలను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన, ట్రైనింగ్ నోడల్ అధికారి, జిల్లా వ్యవసాయ జాయింట్ డైరెక్టర్ శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

నివాళులర్పించిన మున్సిపల్ చైర్మెన్

నవతెలంగాణ -శాలిగౌరారం

మండలంలోని తిరుమల రాయిని గూడెం గ్రామానికి చెందిన గంధసిరి సత్తమ్మ బుధవారం సాయంత్రం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకొన్న నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్ గురువారం సత్తమ్మ మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు నివాళులర్పించిన వారిలో నకిరేకల్ స్వర్ణకార సంఘం సభ్యులు చింతోజు నవీన్, ఉరిమెళ్ళ శ్రీనివాస్ కన్నెకంటి నరేందర్ నిమ్మల సైదులు నిమ్మల శ్రీనివాస్ భూపతి రఘుపతి శ్రవణ్ చంద్రయ్య గుండగోని రమేష్ తదితరులు నివాళులు అర్పించారు.

హరితహారం అగ్గిపాలేనా..?

- జాతీయ రహదారి పక్కన నిప్పుపెట్టడం తో కాలిపోయిన చెట్లు
- నీరు గారుతున్న నిర్లక్ష్యం



నవతెలంగాణ-పెద్దవూర

రాష్ట్రంలో పచ్చదనం పెంపొందించేందుకు గత ప్రభుత్వం శ్రీకారం చుట్టిన హరితహారం పథకం అభాసుపాలవుతోంది. జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా జిల్లాలో పెద్ద ఎత్తున మొక్కలు నాటారు. పచ్చదనం పెంపులో కీలకంగా మారాల్సిన అధికారుల పర్యవేక్షణ లోపంతో ఈ కార్యక్రమం నిర్వీర్యమవుతోంది. నాటిన మొక్కలు పెద్దయిన తరువాత కాల్చి వేస్తున్నారు .నల్గొండ జిల్లాలో పెద్దవూర మండలం నాగార్జున సాగర్ నియోజకవర్గం చలకుర్తి ఎక్స్ రోడ్డు వద్ద నాగార్జున సాగర్ హైదరాబాద్ జాతీయ రహదారి పై రెండు వరసల్లో చెట్లు పెంచారు.రూ. లక్షలు వెచ్చించి గత పదేళ్ల నుంచి పెంచి పెద్ద జేసిన చెట్లు చాలా చోట్ల నిప్పు పెట్టడంతో చెట్లన్ని కాలిపోయాయి.దీంతో రూ. లక్షల నిధులు వృథా అయ్యాయి.

నీరుగారుతోన్న లక్ష్యం

సాగర్ నియోజకవర్గం లోని బెట్టల తండా, గర్నెకుంట, పోతునూరు, వెల్మ గూడెం,పినవూర, కొత్తలూరు, పెద్దగూడెం, ఉట్లపల్లి, చలకుర్తి, కుంకుడు చెట్టు తండా,రోడ్ల వెంట గ్రామాల్లో వేల సంఖ్యలో చెట్లు పెరిగాయి.సరైన ప్రణాళికలు లేకపోవడంతో రోడ్ల వెంట విద్యుత్తు తీగల కింద నాటారు. ఏపుగా పెరగగానే విద్యుత్తు సమస్య తలెత్తుతుందని కొమ్మలు, చెట్లను నరికివేస్తున్నారు. ఈదురుగాలులు, వర్షాలకు చెట్లు విరిగి విద్యుత్తు తీగలపై పడుతున్నాయి.

ప్రత్యేకాధికారులు దృష్టిపెడితేనే...

సర్పంచుల పదవీ కాలం ముగిసి ప్రత్యేకాధికారుల పాలన రావడంతో వారు పట్టించుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి.నాగార్జున సాగర్ నియోజకవర్గం వ్యాప్తంగా ఇదే పరిస్థితి ఉంది. ఇప్పటికైనా అధికారులు దృష్టిసారించి మొక్కల సంరక్షణకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

దాసి సుదర్శన్ నిరాడంబర వ్యక్తి

- మాజీ ట్రైకార్‌చైర్మెన్ రాంచందర్ నాయక్

నవతెలంగాణ-నల్లగొండడెస్క్

దాసి సుదర్శన్ నిరాండంబర వ్యక్తి అని మాజీ ట్రైకర్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్ నాయక్ అన్నారు .నాగార్జునసాగర్ హిల్ కాలనీలోని స్థానిక గ్రంథాలయంలో బుధవారం రాత్రి కుటుంబ సభ్యులు శ్రేయోభిలాషుల ఆధ్వర్యంలో ప్రముఖ చిత్రకారుడు కళాకారుడు ,సీనియర్ పాత్రికేయులు, జాతీయ అవార్డు గ్రహీత దాసి సుదర్శన్ సంస్మరణ సభ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ట్రైకార్ చైర్మెన్ రాం చందర్, సమూహ సెక్యులర్ రైట్స్ ఫోరం జిల్లా కన్వీనర్ ప్రభాకర్ హాజరయ్యారు. సమావేశంలో ముందుగా దాసి సుదర్శన్ సతీమణి స్వతంత్ర సుదర్శన్, సుదర్శన్ అభిమానులు, శ్రేయోభిలాషులు సుదర్శన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ... దాసి సుదర్శన్‌గా ప్రసిద్ధులైన మిర్యాలగూడలో ప్రముఖ ఆర్టిస్టుగా, సాహితీవేత్తగా సురపరిచితులైన సుదర్శన్ నాగార్జునసాగర్ జూనియర్ కాలేజ్ లో డ్రాయింగ్ మాస్టర్ గా పనిచేస్తూ, ఎంతోమంది విద్యార్థులను కళల వైపు, సాహిత్యం వైపు మళ్లించి ఉన్నత శిఖరాలకు చేర్చిన ఘనత ఆయనకే దక్కింది. ఆర్టిస్టుగా, సాహితీవేత్తగానే కాకుండానే ఆయన జర్నలిస్టుగా కూడా వివిధ పత్రిక ల్లో వ్యాసాలు, వార్తలు రాస్తూ ప్రజ్ఞ పాటవాలను నిరంతరం ప్రకటిస్తుండేవారు సుదర్శన్ ఆయన విదయ వివిధ ప్రజ్ఞ పాటలతో సినిమా రంగాన్ని కూడా ఆయన సులపరిచితులే. ఈ కార్యక్రమంలో మట్టి మనిషి పాండురంగారావు, టీఎన్జీవో స్థానిక అధ్యక్షులు రాములు, సంజీవయ్య ,రామ్మోహన్ రాజు ,పాత్రికేయులు పున్న కృష్ణమూర్తి, జర్నలిస్ట్ పిట్టంపల్లి హరికృష్ణ, మున్నా, స్వతంత్ర, రాందాస్ , స్థానిక పాత్రికేయులు శర్మ, శ్యాం కుమార్, అప్పారావు, నామలింగయ్య, సత్యనారాయణ మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

రూట్ మొబైల్స్ సిబ్బంది విధులు ప్రధానమైనవి

- ఎస్పి రాహుల్ హెగ్డే



నవ తెలంగాణ-సూర్యాపేట

ఎన్నికల నిర్వహణలో రూట్ మొబైల్ విధులు ప్రధాన్యమైనవని ఎస్పీ రాహుల్ హెగ్డే అన్నారు.అదనపు ఎస్పి నాగేశ్వరరావు, ట్రైనీ ఐపిఎస్ అధికారి రాజేష్ మీనా లతో కలిసి గురువారం సాయంత్రం స్థానిక జిల్లా పోలీసు కార్యాలయం లో రూట్ మొబైల్స్ డ్యూటీ పోలీస్ సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా పని చేయాలన్నారు. ఎన్నికల రూట్ ల నందు విధులు నిర్వర్తిస్తున్నప్పుడు ముఖ్యంగా ఆ మార్గం పై, ఆ మార్గంలో వచ్చే గ్రామాలు, పోలింగ్ కేంద్రాలు, సమస్యాత్మక ప్రాంతాలు మొదలగు వాటిపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని కోరారు. పోలింగ్ కేంద్రాలు ఎన్ని ఉన్నాయో వాటి స్థితిగతులపై నిశిత పరిశీలన ఉండాలని ఆదేశించారు. సెక్టార్ అధికారులు, స్ట్రైకింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ అధికారులు ఎవ్వరూ ఉన్నా వారి అధికారిక ఫోన్ నంబర్ల, వివరాలు కలిగి ఉండాలన్నారు. ఎన్నికల పోలింగ్ కేంద్రాల వద్ద విధుల్లో ఉన్న సిబ్బందితో, మార్గంలో ముఖ్యమైన విధుల్లో ఉన్న పోలీసు అధికారులతో సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. ఎన్నికల సామాగ్రిని పోలింగ్ కేంద్రాలకు తరిలించడం, ఎన్నికల అనంతరం స్ట్రాంగ్ రూమ్ లకు తరలించడం విధులు కూడా రూట్ మొబైల్ సిబ్బందికి చాలా ముఖ్యమైనవని పేర్కొన్నారు. ఎలాంటి అవరోధాలు లేకుండా సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని , పోలింగ్ విధులలో ఉన్న సిబ్బందితో సమన్వయం కలిగి ఉండాలని కోరారు. సమస్యలు వస్తె సంభందిత పై అధికారుల దృష్టికి, సెక్టార్ అధికారులు, స్ట్రైకింగ్ ఫోర్స్ అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని పేర్కొన్నారు. పోలింగ్ కేంద్ర అధికారి అనుమతి లేకుండా పోలింగ్ కేంద్రాల లోకి సిబ్బంది వెళ్ళవద్దని ఎస్పి సూచించారు. మొబైల్ ఫోన్స్ ను పోలింగ్ కేంద్రాల లోకి అనుమతించవద్దని కోరారు. పోలీస్ నోడల్ అధికారులు తమ పరిధిలో సిబ్బందితో సమావేశం నిర్వహించి విధులు నిర్వహణపై దిశానిర్దేశం చేయాలని, పరిస్థితులకు తగ్గట్టు సిబ్బందిని సమాయత్తం చేయాలని సూచించారు. ట్రబుల్స్ మాంగర్స్ ను కట్టడి చేయాలని, అక్రమ రవాణాపై నిఘా ఉంచాలని, ఓటరును ప్రభావితం చేసే ప్రలోబాలకు గురి చేసే వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశం లో డిఎస్పీ లు రవి, మట్టయ్య, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ వీర రాఘవులు, ఎలక్షన్ సెల్ ఇన్స్పెక్టర్ జితేందర్ రెడ్డి, సర్కిల్ ఇన్స్పెక్టర్ లు రాజశేఖర్, శ్రీను, రఘువీర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, ఎలక్షన్ సెల్ యసై లు, సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గ యసై లు పాల్గొన్నారు.

10 జీపీఏ సాధించిన శ్రీ చేతన విద్యార్థులకు డీఈఓ అభినందనలు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో 10 జీపీఏ సాధించిన శ్రీ చేతన ఇంగ్లీష్ మీడియం విద్యార్థులకు జిల్లా విద్యాధికారి బి.బిక్షపతి విద్యార్థులకు, పాఠశాల యాజమాన్యానికి అభినందనలు తెలిపారు.గురువారం ఆయన కార్యాలయంలో పాఠశాల యాజమాన్యం ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులతో కలిసి డిఓకు పుష్పగుచ్చం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ లక్ష్యాన్ని సాధించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పుచ్చకాయల వెంకట్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ పుచ్చాకాయలవెంకట్ రెడ్డి మాట్లాడుతూసంచలన విజయాలు సాధించడానికి నిరంతరము కృషి చేసిన విద్యార్థులకు అభినందనలు.ప్రయత్నించిన ఉపాధ్యాయులకు, సహకరించిన తల్లిదండ్రులకు, శ్రేయోభిలాషులకు, ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.



కాంగ్రెస్‌లో చేరిన కడెం రాములు

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

మండలంలోని నేలపట్ల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కడెం రాములుతో పాటు అనుచర వర్గం 20 మంది మునుగోడు ఎమ్మెల్యే భువనగిరి పార్లమెంట్ ఇంచార్జ్ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో భువనగిరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి చౌటుప్పల్ మండల పరిషత్ ఎంపీపీ తాడూరి వెంకట్ రెడ్డి జడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేన రెడ్డి మండల అధ్యక్షులు బోయ దేవేందర్ సీనియర్ నాయకులు గుండు మల్లయ్య గౌడ్ డిసిసిబి మాజీ డైరెక్టర్ పిల్లలమర్రి శ్రీనివాస్ నేత పాల్గొన్నారు.